PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 163 | విజయవాడ, శనివారం 14 జనవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 14 January 2023 | Rs

విద్వేష ప్రసంగాలపై చర్యలేం తీసుకున్నారు?

- అఫిడవిట్ దాఖలు చేయండి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

లోపలి పేజీలో..

భారత్ శుభారంభం



- స్పెయిన్‌పై 2-0గోల్స్‌తో గెలుపు
- హాకీ ప్రపంచకప్

లోపలి పేజీలో..

హిమాచల్ ప్రదేశ్‌లో

ఒపిఎస్

- మాట నిలబెట్టుకున్న సుఖ్విందర్ సర్కార్

చండీగఢ్ : ప్రస్తుతం జాతీయ పెన్షన్ వ్యవస్థ (ఎన్‌పిఎస్) కిందకు వస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ నేతృత్వంలోని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయించింది. ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు అధ్యక్షతన సిమ్లాలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని (ఒపిఎస్) పునరుద్ధరిస్తామని 2022 అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. "జాతీయ పెన్షన్ వ్యవస్థ (ఎన్‌పిఎస్)గా ప్రస్తావించే కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం కిందకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకాన్ని (ఒపిఎస్)ను అందజేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు 1.36లక్షల మంది ఎన్‌పిఎస్ ఉద్యోగులకు లబ్ది చేకూరుతుంది." అని అధికారిక ప్రకటన పేర్కొంది. 2022 అసెంబ్లీ ఎన్నికలకు రూపొందించిన పార్టీ ఎన్నికల ప్రణాళికను ప్రభుత్వ విధాన పత్రంగా ఆమోదించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. ఆ పత్రాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలని నిర్ణయించింది.

రాష్ట్రంలో లక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తామన్న హామీతో సహా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు అనుసరించాల్సిన ప్రణాళికను ఖరారు చేయడానికి మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. 18 నుంచి 60ఏళ్ల వయసు గల మహిళలకు రూ.1500 మంజూరు చేసేందుకు కూడా ప్రణాళికను ఖరారు చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆ ప్రకటన తెలిపింది. హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడానికి కృషి చేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గె, సీనియర్ కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు మంత్రివర్గం కృతజ్ఞతలు తెలియజేసింది.

ఆ రాష్ట్రాల సరసన ..

ఒపిఎస్‌ను పునరుద్ధరించాలన్న నిర్ణయంతో రాజస్తాన్, ఛత్తీస్‌ఘర్, జార్ఖాండ్, పంజాబ్ రాష్ట్రాల సరసన హిమాచల్ ప్రదేశ్ నిలచింది. రాజస్తాన్, ఛత్తీస్‌ఘర్, జార్ఖాండ్ రాష్ట్రాలు ఇప్పటికే తమ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేశాయి, పెన్షన్ ఫండ్ రెగ్యులేటర్ల డెవలప్‌మెంట్ అథారిటీ (పిఎఫ్ఆర్‌డిఎ)కు కూడా ఎన్‌పిఎస్ నుండి తప్పుకుంటున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తెలియచేశాయి. ఎన్‌పిఎస్ కింద పిఎఫ్ఆర్‌డిఎ ఇప్పటికే ఉద్యోగులనుండి సమీకరించిన కార్పస్ ఫండ్‌ను వెనక్కి ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాలు కోరాయి. అయితే, ఒపిఎస్‌ను తిరిగి అమలు చేయాలన్న ప్రతిపాదనలను తాము అంగీకరించేది లేదని కేంద్రం ఇప్పటికే ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేసింది. అదేవిధంగా పిఎఫ్ఆర్‌డిఎ 2013 చట్టం ప్రకారం కార్పస్ ఫండ్‌ను వెనక్కి తిరిగిచ్చే అవకాశం కూడా లేదని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఈ వైఖరితో ఏం చేయాలన్న విషయమై రాజస్తాన్‌చ ఛత్తాస్‌ఘర్, జార్ఖాండ్ రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి.

తాత్కాలిక సర్దుబాటును రద్దు చేయాల్సిందే..

- ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆందోళనలు

లోపలి పేజీలో..



బరులు రెడీ!

- కోడి పందేలకు భారీ ఏర్పాట్లు
- పోలీస్ హెచ్చరికలు బేఖాతరు
- అధికార పార్టీ ప్రజాప్రతినిధుల మద్దతు





కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం జార్జిపేటలో ఏర్పాటు చేస్తున్న బరులు, స్టేజీ, (ఇన్‌సెట్‌లో) బాపట్ల జిల్లా రేపల్లెలో పోటీ కోసం పొట్టేలును తీసుకొస్తున్న పెంపకందారులు

ప్రజాశక్తి- యంత్రాంగం

సంక్రాంతికి కోడి పందేలు నిర్వహించేందుకు భారీ బరులు సిద్ధమయ్యాయి. పంట పొలాలను, లేఅవుట్లను, ఖాళీ స్థలాలను ట్రాక్టర్లతో దున్ని మరీ ఇప్పటికే కొన్నిచోట్ల చదును చేశారు. మరొకొన్ని చోట్ల ఇదే పనిలో ఉన్నారు. పోలీసుల హెచ్చరికలను ఏ మాత్రమూ ఖాతరు చేయడం లేదు. కోడి పందేల నిర్వహకులకు కొందరు ప్రజాప్రతినిధులు మద్దతు ప్రకటిస్తున్నారు. పలుచోట్ల ఎమ్మెల్యే స్వయంగా పందేలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ప్రచారం చేస్తున్నారు. బరుల వద్దే మందు, విందుకు ఏర్పాట్లకు షాపులను పెట్టుకునేందుకు కోడిపందేల నిర్వాహకులు వేలం నిర్వహించినట్టు సమాచారం. పోలీసులు అడ్డుకున్నా ఆగేది లేదని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కోడి పందేలు నిర్వహించి తీరుతామని ఎమ్మెల్యే బాహాటంగా ప్రకటించడం, కోడిపందేల నిర్వహించేందుకు జరిగిన సమావేశంలో మంత్రి సైతం పాల్గొనడం చర్చనీయాంశమైంది. ఈ జిల్లాలోని లంకల గ్రామాల నుంచి సారా పెద్ద ఎత్తున కోనసీమకు తరలుతున్నట్టు సమాచారం. కోనసీమ జిల్లా అమలాపురంలోని కాటన్ గెస్ట్ హౌస్‌లో జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. కోడిపందేల నిర్వహణపై రెండు గంటలపాటు చర్చించారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్‌ఎలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు, పొన్నాడ సతీష్‌కుమార్, చిర్ల జగ్గిరెడ్డి, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు తదితరులు హాజరయ్యారు. కోడి పందేల పట్ల కఠినంగా వ్యవహరిస్తోన్న జిల్లా ఎస్‌పిపై వీరిలో పలువురు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం... జట్టీ పందేలకు అనుమతిస్తే బరుల వద్ద గుండాట లేకపోతే నిర్వాహకులకు మిగిలేదేముంటుందని కొందరు ద్వితీయశ్రేణి నాయకులు ఈ సమావేశంలో వ్యాఖ్యానించారు. పండుగ మూడు రోజులూ కోడిపందేలు జరిగేలా సహకరించాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రి మిథునరెడ్డిని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కొందరు కోరారు. సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా వీటిని నిర్వహిస్తారని, వీటిని అడ్డుకొని ప్రజల ఆనందంపై ఆంక్షలు పెట్టరాదని అన్నారు. ఈ సమావేశానికి మీడియాను, బయట వ్యక్తులను అనుమతించలేదు. సమావేశం అనంతరం బయటకు వచ్చిన రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు విలేకర్లతో మాట్లాడుతూ కోడి పందేలను ఎస్‌పి అడ్డుకోవాలని చూస్తున్నాని, అయినా ఎప్పటిలా కోడిపందేలు, గుండాట ఉంటాయని తేల్చి చెప్పారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, ఏలూరు, పశ్చిమగోదావరి, బాపట్ల, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో బరులు ఇప్పటికే సిద్ధమయ్యాయి. కోనసీమ, కాకినాడ జిల్లాల మధ్యలో ఉన్న తాళ్లరేవు మండలం జార్జిపేటలో ఇప్పటికే భారీ సెట్టింగులు వేశారు. రాత్రి, పగలు నిరాటంకంగా పందేలు నిర్వహించేందుకు ఫ్లడ్‌లైట్లను సైతం ఏర్పాటు చేస్తున్నారు. కోనసీమలో ఐ.పోలవరం, అల్లవరం మండలాల్లోనూ ఇదే తరహా ఏర్పాటు చేస్తున్నారు. ఈ పందేలను తిలకించేందుకు కొందరు ప్రజాప్రతినిధులు, మంత్రులతోపాటు తెలంగాణ నుంచి కూడా రాజకీయ నాయకులు వస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు విఐపి గ్యాలరీలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని పెనుమూడి-ఓలేరు మార్గంలోగల 216 జాతీయ రహదారి పక్కనే ఉన్న వెంచర్లలో పదుల సంఖ్యలో బరులు సిద్ధమయ్యాయి. గురువారం నుంచే

మిగతా 2లో

విశాఖ ఉక్కుపై అఖిలపక్షం

సిపిఎం డిమాండ్

- ముఖ్యమంత్రికి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు విషయమై కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఏ మాత్రం మార్పు లేకపోవడం, మరోవైపు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న పోరాటం 700 రోజులకు చేరిన నేపథ్యంలో ఈ విషయమై చర్చించేందుకు తక్షణం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి శుక్రవారం లేఖ రాశారు. స్టీలు ప్లాంటును వ్యూహాత్మక అమ్మకం చేయాలని కేంద్రం చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమవడం, అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినా కేంద్రం తీరులో ఏ మాత్రం మార్పు లేదని ఈ లేఖలో పేర్కొన్నారు.

'విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను వ్యూహాత్మక అమ్మకం చేయాలని కేంద్ర ప్రభుత్వ ఫైనాన్షియల్ సబ్ కమిటీ 27.1.2021న చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని కార్మికులు, అధికారులు, కాంట్రాక్టు కార్మికులు కలిసి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా 700 రోజులుగా పోరాటం సాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా పలు సార్లు కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం పదేపదే పార్లమెంటులో విశాఖ స్టీల్‌ప్లాంటును అమ్ముతామని ప్రకటనలు చేస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ విలువ నిర్ణయించడానికి రెండు కమిటీలను వేశారు. వీటికి వ్యతిరేకంగా జనవరి 30వ తేదీన విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద అఖిలపక్ష పార్టీలతో భారీ సభ నిర్వహించాలని పోరాట కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకోవడానికి రాష్ట్రం యావత్తూ ఏ విధంగా కృషిచేయాలనే అనే అంశంపై అఖిలపక్ష సమావేశం జరిపి చర్చించడం సమంజసం అని సిపిఎం రాష్ట్ర కమిటీ భావిస్తోంది.' అని లేఖలో వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంటని నేడు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలకే మణిహారమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ఐదువేల కోట్ల రూపాయిల పెట్టుబడి పెట్టిందని, కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ పన్నులు, డివిడెంట్ల ద్వారా 59 వేల కోట్ల రూపాయిలకు పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు చెల్లించిందని పేర్కొన్నారు. విశాఖ నగరం అభివృద్ధి కావడానికి కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు కీలకమని, అందులో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రథమస్థానంలో ఉందని వివరించారు. 30 వేల మంది ప్రత్యక్షంగాను, మరో లక్షమంది పరోక్షంగాను స్టీల్‌ప్లాంట్‌పై ఆధారపడి జీవిస్తున్నారని, 22 వేల ఎకరాల భూమిని 16 వేల మంది రైతులు అతిచౌకగా ఇచ్చారని పేర్కొన్నారు. వీరిలో ఎనిమిది వేల మందికి నేటికీ ఉద్యోగాలు రాలేదని తెలిపారు. 2021-22 సంవత్సరానికి 945 కోట్లు లాభాల్లో ఉందని తెలిపారు. అయినా, ప్లాంటును

మిగతా 2లో

ఏమీ చేయలేం : మంత్రి ధర్మాన

23న డి ఫార్మసీ సీట్ల కేటాయింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లు, ఫార్మసీ సంస్థల్లో డిప్లమో ఇన్ ఫార్మసీ కోర్సుల సీట్ల కేటాయింపు ఈ నెల 23వ తేది జరుగుతుందని సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 18,19 తేదీల్లో ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజును చెల్లించాల్సి ఉందని, సర్టిఫికెట్ వెరిఫికేషన్ 19,20 తేదీల్లో ఉంటుందని తెలిపారు. కళాశాలల ఎంపికను 19నుంచి 21వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని, 23వ తేదీన సీట్ల కేటాయింపు జరగనుండగా 24నుంచి విద్యార్థులు తరగతులకు హాజరుకావాల్సి ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆప్షన్ల ఎంపికకు సంబంధించిన వివరణాత్మక నోటిఫికేషన్, షెడ్యూల్, పొందుపరచవలసిన పత్రాల వివరాలను https//updpharm.nic.in వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు.



మార్చికి మెడికల్ కాలేజీలు

- సమీక్షలో సిఎస్ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలల పనులను మార్చి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి అన్నారు. సచివాలయంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయనగరం, మచిలీపట్నం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాల వైద్య కళాశాలల అంశాన్ని ప్రస్తావించారు. వీటి నిర్మాణ పనులను సాధ్యమైనం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వీటి నిర్మాణ పనులకు ప్రభుత్వ పరంగా విడుదల చేయాల్సిన నిధులను ఏమాత్రం జాప్యం చేయకుండా విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించారు. అవసరమైన నిధులను వచ్చే ఏడాది బడ్జెట్‌లో తగిన కేటాయింపులు జరిగేలా చూడాలని చెప్పారు. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులను క్లెయిమ్ చేసేందుకు పెండింగ్‌లోనున్న బిల్లులను క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంతృప్తికర స్థాయిలో ఆరోగ్యపథకం అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నూతన వెబ్‌సైట్, మొబైల్‌యాప్‌లను రూపొందించే పనులను తక్షణమే చేపట్టాలన్నారు.

మహా ప్రస్థాన వాహనాలు ఎన్‌జిఓలకే:

మహా ప్రస్థానం వాహనాలతో పాటు 104, 108 సేవలను కూడా సిఎస్ సమీక్షించారు. మహా ప్రస్థానం వాహనాల నిర్వహణా బాధ్యతలను ఎన్‌జిఓలకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ఇంకా సిఎస్ఆర్ నిధులను వెచ్చించేందుకు పిఎస్‌యులతో పాటు ఎన్‌జిఓలను, ప్రైవేటు ఏజెన్సీలను గుర్తించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె.నివాస్, ఎపిఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్‌డి. మురళీధర్‌రెడ్డి, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సిఇఓ హరీంధర ప్రసాద్, ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

31 నుంచి పార్లమెంట్ సమావేశాలు

1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 31 నుంచి ఏప్రిల్ 6 వరకూ 66 రోజులపాటు నిర్వహించనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. పార్లమెంట్ నూతన భవనంలో తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారి ప్రారంభోపన్యాసం చేస్తారు. ఆ తరువాత ఆర్థిక సర్వేను కేంద్రం ప్రవేశపెట్టనుంది. ఫిబ్రవరి 1న వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా నిర్వహిస్తారు. తొలి విడతలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు, రెండోవిడతలో మార్చి 13 నుంచి ఏప్రిల్ 6 వరకు సమావేశాలు జరగనున్నాయి. తొలి విడతలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై, వార్షిక బడ్జెట్‌పై చర్చ జరుగుతుంది. రెండో విడతలో డిపార్ట్‌మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల గ్రాంట్స్ కోసం డిమాండ్ల పరిశీలన, మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌ల నివేదికలను రూపొందించడం, పలు బిల్లుల ఆమోదానికి కేంద్రం షెడ్యూల్ చేయనుంది.



ఆర్థికవేత్తలతో ప్రధాని భేటీ : బడ్జెట్‌పై కసరత్తు

బడ్జెట్ కసరత్తులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక నిపుణులతో భేటీ అయ్యారు. శుక్రవారం నీతి ఆయోగ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలు శాఖల కీలక అధికారులు, ఆర్థిక నిపుణులు పాల్గొన్నారు. దేశ వృద్ధి రేటు ఏడు శాతం అంచనా వేయగా, వృద్ధి వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలను ప్రధాని కోరారు.

పడిపోనున్న జిడిపి వృద్ధి రేటు

2022-23లో ఏడు శాతం జిడిపి వృద్ధిరేటు ఉండొచ్చని కేంద్ర గణాంకాల శాఖ కార్యాలయం అంచనా వేసిన విషయం తెలిసిందే. ఎనిమిది నుంచి 8.5 శాతం వృద్ధి ఉండొచ్చని గతంలో ప్రభుత్వం రూపొందించిన అంచనాలతో పోల్చితే జిడిపి భారీగా పడిపోనుంది. వృద్ధి 6.8 శాతానికే పరిమితం కావొచ్చని ఆర్‌బిఐ ఇటీవల అంచనా వేసింది. అదే జరిగితే సౌదీ అరేబియా కంటే తక్కువ వృద్ధి చోటు చేసుకోనుంది. ఇంతక్రితం ఏడాది 8.7 శాతం వృద్ధితో పోల్చితే ఆర్థిక వ్యవస్థ మందగించనుంది.

జగన్మోహన్‌రెడ్డి రావాల్సిందే!

- కోడికత్తి కేసులో ఎన్ఐఎ కోర్టు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోడికత్తి కేసులో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి కోర్టుకు హాజరు కావాల్సిందేనని ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు ఆదేశించింది. అయితే, ధర్మాసనం సిఎం పేరును నేరుగా ప్రస్తావించలేదు. బాధితుడు కోర్టుకు హాజరై తీరాలని పేర్కొంది. విశాఖపట్నం విమానాశ్రయంలో చోటుచేసుకున్న ఈ సంఘటనలో అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి బాధితుడన్న సంగతి తెలిసింది. ఈ కేసులో నిందితుడైన శ్రీనివాస్ బెయిల్ పిటిషన్ శుక్రవారం ధర్మాసనం ముందుకు వచ్చింది. విచారణ అనంతరం పిటిషన్‌ను డిస్మిస్ చేసి 31వ తేదికి విచారణను వాయిదా వేసింది. ఈ సందర్భంగా పలు ఆసక్తికర వ్యాఖ్యలను ధర్మాసనం చేసింది. ఈ కేసులో బాధితుడు ఇంతవరకు కోర్టుకు రాలేదని ప్రస్తావించింది. బాధితుడిని ఎందుకు విచారించలేదని ప్రశ్నించింది. దీనికి ఎన్ఐఏ న్యాయవాది బదులిస్తూ స్టేట్‌మెంట్ రికార్డు చేశామని వివరించారు. స్టేట్‌మెంటు రికార్డు చేస్తే ఛార్జిషీటులో ఎందుకు

మిగతా 2లో

ఆన్‌లైన్ యాప్ మోసం

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- రాజంపేట అర్బన్

ఆన్‌లైన్ యాప్‌లో పెట్టుబడి పెట్టి మోసపోయిన ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. అన్నమయ్య జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కడప జిల్లా రాజంపేటలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో కర్నూలు జిల్లా శ్రీశైలానికి చెందిన ఇంద్రసేనారెడ్డి (21) మెకానికల్ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతున్నారు. హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. తోటి విద్యార్థులు పండుగకు సొంత గ్రామాలకు వెళ్లారు. ఇంద్రసేనారెడ్డి మాత్రం ఇంటికి వెళ్లలేదు. గురువారం రాత్రి తన హాస్టల్ గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. దీనికి ముందు ఆయన సూసైడ్ లేఖ రాశారు. లోన్‌యాప్‌లో పెట్టుబడి పెట్టి మోసపోయాయని ఆ లేఖలో పేర్కొన్నారు. దీంతో, మరో ప్రత్యామ్నాయం లేక ఆత్మహత్య చేసుకుంటున్నానని ఈ లేఖలో పేర్కొన్నారు. రూ.23 వేలు పెట్టుబడి పెట్టినట్టు సమాచారం. అందిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు మృతుడి తల్లిదండ్రులకు సమాచారం తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సూసైడ్ లేఖను, విద్యార్థి సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంద్రసేనారెడ్డి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న ఇంద్రసేనారెడ్డి

దమ్ముంటే భక్తులపై జిఎస్‌టి మినహాయించండి

- బిజెపికి చింతామోహన్ సవాల్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో



బిజెపికి దమ్ముంటే శ్రీవారి భక్తులపై కేంద్రం విధిస్తోన్న జిఎస్‌టి భారాన్ని టిటిడికి మినహాయించాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు చింతామోహన్ డిమాండ్ చేశారు. తిరుపతిలో మీడియా సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. టిటిడి వద్ద ఉన్న రూ.70 కోట్ల పాత నోట్లను మార్చుకునే అవకాశం కల్పించేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కృషి చేయాలని కోరారు. టిటిడి గదుల అద్దె పెంపుపై బిజెపి అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. అద్దె గదుల పెంపును తమ పార్టీ సమర్థిస్తున్నట్టు తెలిపారు. విమానాల్లో, లగ్జరీ బస్సుల్లో తిరుమలకు వచ్చే కోటీశ్వరులకు ఇచ్చే గదుల అద్దె పెంచడం ఏ మాత్రమూ తప్పుకాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్థానికుల కోసం తీసుకొచ్చిన ప్రత్యేక ప్రవేశాన్ని పున్ణప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల జీతాలు పెంచాలని కోరారు.

సంక్రాంతి సంబరాలు జీవితాల్లో పురోగతి తీసుకురావాలి

- గవర్నర్, సిఎం, చంద్రబాబు, పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి పండుగ సంబరాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో పురోగతిని తీసుకురావాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఆకాంక్షించారు. ఈ మేరకు తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందళ్లు, ధాన్యపు సిరులు గ్రామ సీమలకు సంక్రాంతి శోభను తీసుకొచ్చాయన్నారు. సంక్రాంతి మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండగని పేర్కొన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని, తెలుగు లోగిళ్లలో ఆనందాల సిరులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

కందిపప్పు అక్రమాలపై విచారణకు మంత్రి ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రేషన్ షాపుల ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న కందిపప్పు కొనుగోళ్లలో అక్రమాలతోపాటు నాణ్యత లోపించడంపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కందిపప్పు కిలో రూ.67కు ఆఫ్రికా నుంచి కొనుగోలు చేసి, రూ.120కు సరఫరా చేయడంపై మంత్రి శుక్రవారం ఆరా తీశారు. విజయవాడ ఆటోనగర్‌లోని పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో మంత్రి ఏమిటీ కందిపప్పు గోల అని ఎమ్‌డి వీరపాండియన్‌ను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు ఎక్కడ నుంచి సేకరిస్తున్నారు? ఎంతకు కొనుగోలు చేస్తున్నారనే వివరాలను రెండురోజుల్లో తమ ముందుంచాలని ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిల్లోని స్టాక్ పాయింట్లలో ఏమైనా గోల్‌మాల్ జరుగుతుందా? అనే విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు. అవకతవకలు, అక్రమాలు జరిగాయని తేలితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు.

జగన్మోహన్‌రెడ్డి రావాల్సిందే!

మొదటి పేజీ తరువాయి

పేర్కొనలేదని ధర్మాసనం మరోమారు ప్రశ్నించింది. బాధితుడిని విచారించకుండా మిగిలిన సాక్షులను ఎంత విచారించినా ఉపయోగం లేదని అభిప్రాయ పడింది. ఈ నెల 31వ తేదీన జరగనున్న విచారణకు బాధితుడితో పాటు మిగిలిన సాక్షులు కూడా తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించింది.

బరులు రె'ఢీ'!

మొదటి పేజీ తరువాయి

పొట్టేళ్ల పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పోటీలు ప్రారంభమైనాయి. నాలుగు రోజులపాటు పగలూ రాత్రి పోటీలు నిర్వహించేందుకు అధికార పార్టీ నాయకులు సిద్ధం చేశారు. గుంటూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతోపాటు తెలంగాణ నుంచి భారీగా జూదరులు వస్తారని అంచనాలతో ఆ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. రేపల్లె నియోజకవర్గంలో పందెం కోళ్ల పెంపకం కేంద్రాలు వందకుపైగా ఉన్నాయి. ఒక్కొక్క ఫారంలో 100 నుంచి 150 కోళ్లకు ట్రైనింగ్ ఇస్తున్నారు. ఐదు వేల కోళ్లకుపైనే పందేలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో గతేడాది దాదాపు 400 బరుల్లో పందేలు సాగగా, ఈసారి అంతకంటే ఎక్కువ బరుల్లో పందేలు జరగవచ్చని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. కాళ్ల, ఆకివీడు కైకలూరు, పాలకొల్లు, జంగారెడ్డిగూడెం, దెందులూరు, నిడమర్రు, పెదవేగి తదితర మండలాల్లో భారీ పందేలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆకివీడు, కాళ్ల, భీమవరం, కైకలూరు వంటి మండలాల్లో కారు, బైక్ వంటివి బహుమతులుగా ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. బరుల వద్ద ఘర్షణలు జరిగితే అదుపు చేసేందుకు పెద్ద ఎత్తున బౌన్సర్లను దింపారు. భోగి రోజు మధ్యాహ్నం నుంచి పందేల ప్రారంభించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లూ చేశారు.

విశాఖ ఉక్కుపై అఖిలపక్షం

మొదటి పేజీ తరువాయి

దక్షిణ కొరియాకు చెందిన 'పోస్కో' అనే స్టీల్ కంపెనీకి, మన దేశంలోని అదానీ కంపెనీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం తప్పుడు నిర్ణయం తీసుకున్నదని వివరించారు. వ్యూహాత్మక అమ్మకం వెంటనే చేయలేకపోయినా విశాఖ స్టీల్ పరిశ్రమను బలహీనపర్చే చర్యలనే కేంద్రం చేపడుతోందని, స్టీల్‌ప్లాంట్‌లోని అత్యాధునికమైన 3వ బ్లాస్ట్ ఫర్నేష్‌లో సంవత్సరాల నుండి ఉత్పత్తిని నిలిపివేసిందని పేర్కొన్నారు. అనేక విభాగాల్లో ఉత్పత్తిని 30 శాతానికిపైగా తగ్గించిందని తెలిపారు. ఉక్కు ఫ్యాక్టరీ పుట్టినప్పటి నుండి ఇటువంటి చర్యలు ఎన్నడూ చేపట్టలేదని, యాజమాన్య బోర్డులో నలుగురు ముఖ్యమైన డైరెక్టర్లను కేంద్ర ప్రభుత్వం సంవత్సరకాలంపై నుండి నియామకం చేయలేదని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు సొంత గనులు లేకపోవడమే ప్రధాన సమస్య అని. దీనివల్ల ప్రతి సంవత్సరం ఈ పరిశ్రమ రెండువేల కోట్లు అదనంగా ఖర్చు చేయవలసి వస్తోందని వివరించారు. సొంత గనులు సమకూర్చకపోగావిశాఖ స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపర్చే కుట్ర ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తీరని హాని తలపెట్టడమేనని లేఖలో శ్రీనివాసరావు వివరించారు. ఈ నేపథ్యంలో పైవిషయాలన్నీ చర్చించడానికి వీలైనంత త్వరగా అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున కోరారు.

తాత్కాలిక సర్దుబాటును రద్దు చేయాల్సిందే..

- ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆందోళనలు



గుంటూరు డిఇఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-యంత్రాంగం

బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కోర్టులో ఉందన్న నెపంతో ఎటువంటి సర్వీసు నిబంధనలు లేకుండా, ఉద్యోగోన్నతులు చేపట్టకుండా, ప్రభుత్వం చేపట్టిన తాత్కాలిక పని సర్దుబాటును వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యాన ఉపాధ్యాయులు శుక్రవారం పలు జిల్లాల్లో ఆందోళనలు, ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పని సర్దుబాటు పేరుతో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కేవలం రూ.2500 అదనంగా చెల్లించి హైస్కూల్‌కు పంపించడం సరికాదన్నారు. నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు తక్షణమే ఉద్యోగోన్నతులు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

కర్నూలులో విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నాలో ఫ్యాప్టో రాష్ట్ర నేతలు తిమ్మన్న, హృదయ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ గందరగోళంగా ఉందన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు డిఇఒ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ఆందోళన చేశారు. అనంతరం కలెక్టరేట్ వరకూ ర్యాలీగా వెళ్లి, జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. పని భారం తగ్గించాలని, ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ విశాఖ జిల్లా డిప్యూటి డిఇఒ గౌరీశంకర్‌కు విజయనగరంలో కలెక్టర్ సూర్యకుమారికి, విద్యాశాఖ అధికారి లింగేశ్వర్ రెడ్డికి వినతి అందజేశారు. ఏలూరు డిఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. శ్రీకాకుళంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం డిఇఒ జి.పగడాలమ్మకు వినతిపత్రం అందజేశారు.



నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, కెపి రెడ్డియ్య (పాతచిత్రం)

మాజీ ఎంపి కెపి రెడ్డియ్య కన్నుమూత

- ఎమ్మెల్యే పార్థసారథికి పితృవియోగం
- నివాళులర్పించిన సిఎం జగన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, మొవ్వ :

మాజీ ఎంపి, కృష్ణాజిల్లా పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి తండ్రి కొలుసు పెద రెడ్డియ్య (82) శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కృష్ణాజిల్లా మొవ్వ మండలం కారకంపాడులో జన్మించిన ఆయనకు భార్య సామ్రాజ్యం, ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరిలో ఎమ్మెల్యే సారథి ఒకరు. మరో ఇద్దరు వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉయ్యూరు శాసనసభ్యునిగా టిడిపి తరపున రెడ్డియ్య రాజకీయ ప్రవేశం చేశారు. మచిలీపట్నం ఎంపిగా పోటీచేసి విజయం సాధించారు. తదనంతర పరిణామాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. సిడబ్ల్యుసి కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ తర్వాత ప్రజారాజ్యం పార్టీలో చేరారు. తదుపరి కృష్ణాజిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పంటలను పరిశీలించేందుకు వచ్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు వ్యవసాయ నష్టాలను, రైతుల ఇబ్బందులను తెలియజేసి ఒక్కసారిగా మరోసారి వెలుగులోకి వచ్చారు. అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షునిగానూ వ్యవహరించారు. ఆయన భౌతికకాయాన్ని శుక్రవారం రాత్రి కారకంపాడులోని స్వగృహానికి తరలించారు. రెడ్డియ్య అంత్యక్రియలు శనివారం ఉదయం కారకంపాడులో అధికార లాంఛనాలతో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సిఎం జగన్మోహన్‌రెడ్డి నివాళి

రెడ్డియ్య భౌతికకాయాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సందర్శించారు. భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిఎం జగన్ వెంట మంత్రులు జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి, బందరు ఎమ్మెల్యే పేర్ని నాని, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, రహుల్లా తదితరులు ఉన్నారు.

రైతుల ఖాతాల్లో సంక్రాంతికి రూ.2 వేలు జమ చేయాలి

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి కింద ఇచ్చే రూ.13,750లలో మూడవ విడత కింద సంక్రాంతికి జమచేయాల్సిన రూ.2,000 ఇప్పటివరకూ జమకాలేదని, తక్షణం రైతుల ఖాతాల్లో వేయాలని ఎపి రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు భారీగా పెరిగిన పెట్టుబడుల ఖర్చులతో పోలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఇస్తున్న రూ.13,750 సాయం ఏ మూలకూ చాలదన్నారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంబంధంలేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో రెండువేల రూపాయలను జమచేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా ఈ సాయం అందించాలని కోరారు.

రోడ్‌ట్యాక్స్ ఉపసంహరించుకోండి

- ఎపి లారీ అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం వాహనాలపై పెంచిన త్రైమాసిక రోడ్‌ట్యాక్స్‌ను తక్షణం ఉపసంహరి ంచుకోవాలని ఎపి లారి అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించింది. ఈ మేరకు ఎపి లారి అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గంటెనపల్లి శ్రీనివాసులు, ముజఫర్ అహమ్మద్, ఉపాధ్యక్షులు నన్నపనేని శివాజి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే కేంద్రరాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రవాణారంగం మొత్తం సంక్షోభంలోకి పోయిందని తెలిపారు.

అర్హులకు అందని 'జగనన్న తోడు'

- పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ బాబూరావు
- విజయవాడలో చిరువ్యాపారులను కలిసిన నేతలు



విజయవాడ బీసెంట్ రోడ్డులో జగనన్న తోడు పథకంపై చిరు వ్యాపారులను వివరాలు అడుగుతున్న సిహెచ్.బాబూరావు తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ

'జగనన్న తోడు' పథకంపై ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతన లేదని పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ బాబూరావు విమర్శించారు. విజయవాడ గవర్నర్‌పేట, బీసెంట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్లపై చిరు వ్యాపారం చేసుకుంటున్న వారిని పట్టణ పౌర సమాఖ్య, సిఐటియు నేతలు కలుసుకొని జగనన్న తోడు పథకం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఒకవైపు పెద్దఎత్తున ఆశీలు, కేసుల నమోదు తదితర వివిధ రూపాల్లో హాకర్లపై భారాలు మోపుతున్న ప్రభుత్వం.... అర్హులకు పథకాన్ని వర్తింపచేయకుండా ప్రచారానికే పరిమితమైందని విమర్శించారు. బీసెంట్‌రోడ్డు, లెనిన్ సెంటర్ తదితర ఏరియాల్లో మూడువేల మందికిపైగా చిరు వ్యాపారులుంటే వారిలో 25 మందికైనా ఈ పథకం అమలు కావడంలేదన్నారు. చిరువ్యాపారులను అధికారులు సర్వే ద్వారా గుర్తించి, అర్హుల జాబితాను సంబంధిత సచివాలయాల పరిధిలో ప్రదర్శించాల్సి ఉన్నా ఆ విధమైన ప్రక్రియ జరగడంలేదని తెలిపారు. ముద్ర పథకం కింద దేశవ్యాప్తంగా 24 లక్షల మందికి రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు కేంద్రం చెబుతోందని, రాష్ట్రంలో 15 లక్షల మందికి జగనన్న తోడు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, కానీ ఆచరణలో సరిగా అమలు కావడంలేదన్నారు. వడ్డీ కింద రూ.15 కోట్లు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ లెక్కలు వివరిస్తున్నాయని, ఆచరణలో మాత్రం అర్హులైన వ్యాపారులకు ఈ పథకం వర్తించడం లేదని అన్నారు. కర్నూలు తదితర రాయలసీమ ప్రాంత పట్టణాల్లో చిరు వ్యాపారుల నుండి ఆశీలు రూపంలో మున్సిపల్ సిబ్బంది రూ.15 వరకు వసూలు చేస్తున్నారని, నెలకు సగటున రూ.300 చొప్పున ఏడాదికి రూ.3,600 వసూలు చేస్తున్నారని అన్నారు. దీంతో పాటు చెత్త పన్ను, పోలీసు కేసుల రూపంలో హాకర్లపై భారం మోపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులతోపాటు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు, హాకర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, సిహెచ్ మురళి, సిఐటియు నాయకులు వై.సుబ్బారావు, బి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై వైసిపి కౌన్సిలర్ల కొట్లాట

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం అధికార పార్టీలో అసమ్మతి మరోసారి రచ్చకెక్కింది. ఆ పార్టీ కౌన్సిలర్లు నడిరోడ్డుపై బాహాబాహీకి దిగారు. ఓ ఇంటి నిర్మాణ విషయంలో అందరూ చూస్తుండగానే ఇద్దరు నేతలు తన్నుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు స్టేషన్‌లోనూ ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... హిందూపురం పట్టణంలోని బుక్కడిపేట 5వ వార్డుకు చెందిన కౌన్సిలర్ ఇర్షాద్ అహ్మద్ 29వ వార్డులో ఓ ఇంటిని నిర్మాణం చేస్తున్నారు. ఈయన మూడు అడుగుల రోడ్డును ఆక్రమించుకుని ఇల్లు నిర్మిస్తున్నారని మున్సిపల్ అధికారులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజకు అధికార పార్టీకి చెందిన 29వ వార్డు కౌన్సిలర్ రోషన్ అలీ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆక్రమణ జరిగిందని నిర్ధారించిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, పోలీసుల సహాయంతో ఆ ప్రాంతానికి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న ఇర్షాద్ అహ్మద్ అక్కడికి చేరుకుని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇద్దరు కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు పెద్ద ఎత్తున దూషణలకు దిగారు. చిలికిచిలికి గాలివానల మారి ఒకరినొకరు భౌతికంగా దాడులకు దిగారు. నడిరోడ్డుపైనే ఇద్దరు కొట్టుకున్నారు. పోలీసులు కలగజేసుకుని ఇద్దరికీ సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఈ ఘటనపై ఇరు గ్రూపుల వారు ఒకరిపై ఒకరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

నేటి నుంచి 'వందే భారత్'కు టిక్కెట్ బుకింగ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : రాష్ట్రంలో ఈ నెల 15 వ తేదీ నుండి ప్రారంభం కానున్న వందే భారత్ రైలుకు టిక్కెట్ బుకింగ్ శనివారం నుండి ప్రారంభం కానుంది. రైలు సాధారణ సేవలు 16వ తేదీ నుండి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ట్రైన్ నెంబరు 20833 విశాఖ- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ 05.45గంటలకు ప్రారంభమై 14.15గంటలకు గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని పేర్కొంది. 20834 ట్రైన్ సికింద్రాబాద్ నుంచి 15.00 గంటలకు బయలు దేరి 23.30 గంటలకు విశాఖకు చేరుకుంటుందని తెలిపింది. రాజమండ్రి, విజయవాడ, ఖమ్మం, వరంగల్ స్టేషన్లలో ఈ రైలు ఆగనుంది. ఈ రైలులో 14 ఎసి ఛైర్ కార్‌కోచ్‌లు , 1128మంది ప్రయాణికుల సామర్థ్యంతో రెండు ఎగ్జిక్యూటివ్ ఎసిఛైర్‌కార్ కోచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

ఇండోసోల్ పేరుతో 4,827 ఎకరాల భూదోపిడి

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు సమీపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇండోసోల్ సోలార్ పవర్‌సంస్థ పేరుతో తన సొంతమనుషులకు కోట్లాది రూపాయలవిలువ చేసే 4,827 ఎకరాలను కట్టబెట్టేందుకు పూనుకున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండోసోల్ సంస్థ రూ 33వేల కోట్లతో సోలార్ ప్యానెళ్ల తయారీ యూనిట్‌ను పెట్టబోతున్నట్లు చెబుతున్నారని, రూ లక్ష మూలధనంతో 11నెలల క్రితం ప్రారంభమైన ఆకంపెనీ ఎలా అంతపెట్టుబడిని సమకూర్చుకుంటుందని ప్రశ్నించారు. కడప జిల్లాకు చెందిన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ యజమాని విశ్వేశ్వర్‌రెడ్డి అని తెలిపారు. కంపెనీ అధినేత విశ్వేశ్వర్‌రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేసుకునే వ్యక్తి అని, ఆయన రూ 33వేల కోట్లతో సోలార్ ప్యానెళ్ల పరిశ్రమను ఎలా ఏర్పాటు చేస్తారని అన్నారు. ఇప్పటికే ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేసే కాంట్రాక్టును పొందిన విశ్వేశ్వరరెడ్డి సరఫరా చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లు ఏడాది తిరక్కుండానే పాడైపోతున్నాయని తెలిపారు. విశ్వేశ్వరరెడ్డి కంపెనీలోని డైరక్టర్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితులని అన్నారు.. భూసేకరణపై హైకోర్టులో రైతుల అభ్యంతరాలపై విచారణ జరుగుతుండగానే పేదల మెడపై కత్తి పెట్టి భూముల్ని స్వాధీనం చేసుకోవాలనుకోవడం తగదని అన్నారు. చేవూరు, రావూరు, ఏలూరుపాడు, సాలిపేట గ్రామాల పరిధిలో ఇళ్లను వదిలి మొత్తం భూమిని తీసుకోవాలనుకుంటున్నారని విమర్శించారు. ఇండోసోల్ సంస్థకు భూములు కట్టబెట్టేందుకు ప్రభుత్వం నవంబరు, డిసెంబరు నెలల్లో గ్రామసభలు నిర్వహిస్తే ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేశారని అన్నారు. ఆ ప్రాంతంలో భూమి రిజిస్ట్రేషన్ విలువ ఎకరానికి రూ18.70 లక్షలుంటే బహిరంగ మార్కెట్‌లో రూ25 లక్షల నుంచి రూ 30 లక్షల దాకా వుందని అన్నారు. రామాయపట్నం పోర్టు కార్యకలాపాలు మొదలైతే ఎకరం విలువ రూ 50 లక్షల నుంచి కోటి రూపాయల దాకా అవుతుందని అన్నారు. కావలికి 10 కిలోమీటర్ల దూరంలోని మోచెర్ల గ్రామంలో ఎకరం విలువ రూ15 కోట్లుకాగా అధికారులు ఎకరానికి రూ21.70 లక్షలు ఇస్తామంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

టోల్‌గేట్ల వద్ద కొనసాగిన రద్దీ

ప్రజాశక్తి-కంచికచర్ల : సంక్రాంతి పండుగకు మూడు రోజుల పాటు సెలవులు ఇవ్వటంతో హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాల్లో స్థిరపడినవారు సొంత గ్రామాలకు పయనమయ్యారు. కోస్తా ప్రాంతానికి పయనమైన ప్రయాణికులతో 65వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం వాహనాల రద్దీ పెరిగింది. ఎన్‌టిఆర్ జిల్లాల్లోని చిల్లకల్లు వద్ద గల జీఎంఆర్ టోల్‌గేట్, కీసర స్వర్ణ టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు పెద్దఎత్తున బారులు తీరాయి. కీసర వద్ద నందిగామ సిఐ కె.సతీష్, రూరల్ సిఐ నాగేంద్ర, ఎస్ఐ సురేష్ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఐవి

ధాన్యం కొనుగోలు చేయాల్సిందే

- కలెక్టరేట్‌కు ధాన్యాన్ని తరలించిన అన్నదాతలు
- ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మద్దతు
- ఆర్‌డిఒ జోక్యంతో మిల్లులకు తరలింపు

ప్రజాశక్తి - అమలాపురం (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా)

ధాన్యం కొనుగోలు చేయాలంటూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం రూరల్, అయినవిల్లికి చెందిన రైతులు అమలాపురంలోని కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ట్రాక్టర్లతో ధాన్యం లోడును కలెక్టరేట్ వద్దకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం సేకరణ లక్ష్యాలు పూర్తికావడంతో కొనుగోలు కేంద్రాలను మూసేశారని అన్నారు. దీంతో కొనేవారు లేక కళ్లాల్లోనే ధాన్యం ఉండిపోయిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేయకుండా రబీకి సన్నద్ధమవ్వాలంటూ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ధాన్యం అమ్మకపోతే పెట్టుబడులు ఎక్కడ నుంచి వస్తాయని ప్రశ్నించారు. వ్యాపారుల వద్ద పెట్టుబడులు పెట్టి ధాన్యం పండించామని, ఇప్పుడు కొనకపోతే ఆ అప్పులు ఎలా తీర్చాలంటూ వాపోయారు. విషయం తెలుసుకున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు అక్కడికి చేరుకుని రైతులకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని కనీసం వ్యాపారులకు అమ్ముకుందామన్నా ఆర్‌బికె సిబ్బంది సంచులను సైతం ఇవ్వట్లేదన్నారు. అమలాపురం రూరల్‌లోని ఎ వేమవర్పాడులో 800 క్వింటాళ్ల వరకూ ధాన్యం ఇంకా కళ్లాల్లోనే ఉందని తెలిపారు. ఖరీఫ్ ధాన్యం అమ్ముడుకాక, దాళ్వాకు పెట్టుబడి పెట్టలేక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అనంతరం ఆయన కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు గోనె సంచులు సరఫరా చేసి కళ్లాల నుంచే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆర్‌డిఒ వసంతరాయుడు రైతులతో మాట్లాడి ధాన్యం లోడు ట్రాక్టర్లను మిల్లులకు తరలించారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

పండగ పూటా ఉద్యమ బాటే..

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

సంక్రాంతి పండగ సమయంలోనూ ఉక్కు ఉద్యమం కొనసాగుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 701వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్ - 2 విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఈ నెల 30న ఉక్కు నగరంలోని తృష్ణా మైదానంలో తలపెట్టిన ఉక్కు ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు పివి.రమణమూర్తి, జగదీష్, సంజీవ్, రామరాజు, గిరి, బాలయోగి, రాజేంద్ర, వరప్రసాద్, సాయి, శివ పాల్గొన్నారు.

నివేదిక వచ్చాక చర్యలు : పల్నాడు డిఎఒ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయామని పల్నాడు జిల్లాలోని అచ్చంపేట మండలం తాళ్లచెరువు రైతులు చేసిన ఫిర్యాదుపై విచారణ జరుగుతోందని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి తెలిపారు. బాధిత రైతుల పొలాల్లో సేకరించిన పత్తి ఆకుల నమూనాలను గుంటూరులోని డిఎన్ఎ ఫింగర్ ప్రింట్ ల్యాబ్‌కు పంపించామని, ఆ నివేదిక వచ్చాక విత్తన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 'నకిలీ విత్తన డీలర్లపై పీడీ యాక్ట్' శీర్షికతో ప్రజాశక్తిలో శుక్రవారం ప్రచురించిన వార్తపై జిల్లా వ్యవసాయాధికారి స్పందించారు. తాళ్లచెరువు, అచ్చంపేట గ్రామాల్లో కొనుగోలు చేసిన గంగా, కావేరి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పత్తి విత్తనాలు సాగు చేయగా.. చెట్లు బాగా పెరిగి కాయ పూత రాలిపోతున్నందున నకిలీ విత్తనాలంటూ గతనెలలో జిల్లా కలెక్టర్‌కు రైతులు ఫిర్యాదు చేశారని, వ్యవసాయాధికారులు పొలాన్ని సందర్శించి ఉన్నతాధికారులకు నివేదించగా వివరణాత్మక నివేదిక కోసం శాస్త్రవేత్తలను కోరారని తెలిపారు. రసం పీల్చే పురుగులు, తెగుళ్లు, గులాబీ రంగు కాయ తొలుచు పురుగులు, కాయ కుళ్లు, ఆకుపచ్చ తెగుళ్ల వల్ల తీవ్ర నష్టం జరిగిందని శాస్త్రవేత్తలు నివేదించారని తెలిపారు. అయితే శాస్త్రవేత్తల నివేదికలతో సంతృప్తి చెందని రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాలతో గతనెల 15వ తేదీన బాధిత రైతుల పొలాల నుండి పత్తి ఆకుల నమూనాలను గుంటూరులోని డిఎన్ఎ ఫింగర్ ప్రింట్ ల్యాబ్‌కు పంపినట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

శాశ్వత చట్టంగా ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉమ్మడి రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి శాశ్వత చట్టంగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సబ్‌ప్లాన్ సాధన కోసం అనేక ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు, మేధావులు, వామపక్ష పార్టీల మద్దతుతో పోరాటాలు సాగాయని వివరించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా నిలిపేసేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. చట్టం కాల పరిమితి ఈనెల 23తో ముగుస్తుందని, పది సంవత్సరాలు మాత్రమే అమల్లో ఉంటుందనే నిబంధన ఎత్తేసి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై చట్టం చేసి శాశ్వతంగా అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ చట్టాన్ని ఎత్తేస్తే గిరిజనులు, దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

మత్స్య ఉత్పత్తులకు గిట్టుబాటు ధర

- ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం

రొయ్యలు, చేపలు, పీతలు పండుగప్పలకు గిట్టుబాటు ధర నిర్ణయించి ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా ప్రచారం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం డిమాండ్ చేసింది. రద్దు చేసిన ఆక్వా విద్యుత్ రాయితీని వెంటనే కొనసాగించాలని కోరింది. విజయవాడలోని బాలోత్సవ భవన్లో శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు మాట్లాడారు. ఆక్వా రంగంలో సన్న, చిన్నకారు రైతులు లక్షల రూపాయలు వెచ్చించి రొయ్యలు, పీతలు, చేపలు, పండుగప్పలు సాగు చేస్తున్నారని తెలిపారు. వారికి విద్యుత్ సబ్సిడీ వస్తుంటే వైసిపి ప్రభుత్వం దాన్ని నిలిపేసిందని తెలిపారు. దీంతో కరెంటు బిల్లులు కట్టలేక అప్పుల పాలయ్యారని చెప్పారు. రొయ్యల వ్యాపారులు రాజకీయ నాయకులతో సిండికేట్ అయ్యి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఉత్పత్తులకు గిట్టుబాటు ధర నిర్ణయించి ఎప్పటికప్పుడు పత్రికల్లో ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కొపనాతి తాతయ్య, జల్లి రామ్మోహనరావు, ఆంద్రాజు దుర్గారావు, వైడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జీఓ 1పై వివాదం తగదు : విజయబాబు

కందుకూరు, గుంటూరులో టిడిపి నిర్వహించిన సభల్లో జరిగిన ప్రాణనష్టాన్ని దృష్టిలో వుంచుకొని ప్రజలకు రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓనెంబర్ వన్‌పై ప్రతిపక్షపార్టీలు వివాదం చేయడం తగదని అధికారభాషా సంఘం ఛైర్మన్ విజయబాబు అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో ఎపి ఇంటలెక్చువల్స్ అండ్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో రోడ్‌షోలు, ర్యాలీలు, పౌరహక్కులు, జీఓనెంబర్ వన్ అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. రిటైర్డ్ ఎఎస్‌పి ఎఎస్ఎన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజు, న్యాయవాది పిళ్లా రవి, ప్రొఫెసర్ పద్మారావు తదితరులు మాట్లాడారు.

'ఉక్కు' అమ్మకాన్ని నిరసిస్తూ భోగి మంట

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించడాన్ని నిరసిస్తూ విశాఖ జిల్లా మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియం జంక్షన్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం రాత్రి భోగి మంట వేశారు. సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి, వార్వా, నివాస్, ఎస్ఎఫ్ఐలతో పాటు పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. భోగిమంటలో ఒక్కో కట్టె వేస్తూ 'సేవ్ వైజాగ్ స్టీల్, స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం, ప్లాంట్‌ను ప్రయివేటీకరించొద్దు, అమ్మేదెవడురా.. కొనేదెవడురా..' అంటూ నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో - ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ కెఎం.కుమార్ మంగళం మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించి రెండేళ్లు అవుతోందని, నాటి నుండి నేటి వరకూ పెద్ద ఎత్తున ఉద్యమం సాగుతోందని తెలిపారు. ఉక్కు పోరాటం ప్రజా ఉద్యమంగా మారుతోందన్నారు. సంక్రాంతికి ముగ్గులు వేసి సేవ్ స్టీల్‌ప్లాంట్ నినాదాలు రాయాలని పిలుపునిస్తే దానిని ప్రజలు అందిపుచ్చుకున్నారన్నారు.

శనివారం వేసే భోగి మంటల్లో కూడా ప్రతి ఇంటి నుంచి ఒక కట్టె, పిడక వేసి ఉక్కుపై మోడీ ప్రభుత్వ చర్యను నిరసించాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మే ప్రతిచర్యనూ ప్లాంట్ కార్మికులు, విశాఖ ప్రజలు తిప్పికొడుతున్నారని తెలిపారు. ప్లాంట్ అమ్మకపు బాధ్యతను బిజెపి ప్రభుత్వం ఎంపి జివిఎల్.నరసింహారావుకు అప్పగించ డంతో విశాఖకు ఆయన తరుచూ వస్తున్నారన్నారు. ప్లాంట్ ప్రయివేట్‌పరమైతే బిజెపిని, ఆ పార్టీ నాయకులను ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.మణి, కృష్ణారావు, ఐద్వా నాయకులు కె.కుమారి, లలిత, డివైఎఫ్ఐ నాయకులు తులసీ, కెజె.రావు, వార్వా, పెన్షనర్ల సంఘం నాయకులు వి.తులసీరాం, చలపతి, త్రినాధరావు, దేముడు, పిఎన్ఎం నాయకులు ఎం.చంటి, పివి.రమణ పాల్గొన్నారు.



'సేవ్ వైజాగ్ స్టీల్' అని నినదిస్తూ భోగి మంట వేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

విశాఖ 'ఉక్కు'పై ఏమీ చేయలేం

- నిలువరించేందుకు వీల్లేని పరిణామాలు కనిపిస్తున్నాయి : మంత్రి ధర్మాన

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి



విశాఖ ఉక్కును ప్రయివేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకున్న తర్వాత ఇంకా చేసేదేముందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. వైసిపి ఎంపిలు విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఎందుకు పోరాడడం లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన విమర్శలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. శ్రీకాకుళంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి ధర్మాన మాట్లాడారు. ప్రభుత్వం వ్యాపారం చేయకూడదన్న పాలసీని తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, దేశవ్యాప్తంగా కొన్ని పరిశ్రమలను ప్రయివేటుపరం చేయాలని నిర్ణయించిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించొద్దని ఇప్పటికే పలుమార్లు కేంద్ర పెద్దలను కలిసి విన్నవించామని తెలిపారు. తన పాలసీ విషయమై కేంద్రం స్పష్టమైన వైఖరితో ఉందన్నారు. దీన్ని నిలువరించే వీలులేదన్న విధంగా ఇప్పటి పరిణామాలు ఉన్నా యని పేర్కొన్నారు. అమరావతిలో రైతుల నుంచి భూములు కొనుగోలు చేసిన వారు వాటితో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామంటే, ఉత్తరాంధ్రకు ప్రత్యేక రాష్ట్రం కోరుకుంటామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల జీవన స్థితిగతులు, ఆయు:ప్రమాణాలు తెలిసిన వ్యక్తిగా అడుగుతున్నానని, తాను అడగకపోతే తర్వాతితరమైనా అడుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ వ్యాపారవేత్త చంద్రబాబుకు పవన్ మద్దతు పలకడమేమిటని ప్రశ్నించారు. విశాఖలో భూములు తాకట్టు పెట్టి తెచ్చిన డబ్బులను ఎవరి కోసం ఖర్చు చేస్తున్నామో తెలుసుకోవాలన్నారు. విశాఖలో సైనికుల భూమిని కబ్జా చేశానని అంటున్నారని, ఏ సైనికుడి భూమిని ధర్మాన కబ్జా చేశారో చెప్పగలరా? అని ప్రశ్నించారు

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు పిఎఫ్

- జెఎసి డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ ప్రాజెక్టు పరిధిలోని ఆయుష్, నేషనల్ మెంటల్ హెల్త్, నేషనల్ వైరల్ హెల్త్ కంట్రోల్ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జెఎసి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జెఎసి గౌరవ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, ఛైర్మన్ డి దయామణి, కన్వీనర్ సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జె సింహాచలం శుక్రవారం నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మెంటల్ హెల్త్ విభాగంలో 74మందికి, ఆయుష్ విభాగంలో 276మందికి, వైరల్ విభాగంలో 14మందికి పిఎఫ్ అమలు కావడం లేదని తెలిపారు. వారందరికీ పిఎఫ్ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

ఐ.ఎ.నెం. 1576/2022 ఇన్ ఓ.యస్ నెం.405/2022

బిట్వీన్:
బండ్లమూడి రవిచంద్ర .... పిటిషనర్/వాది
మరియు
దాసరి రంగమణి మరియు ఇతరులు
.... రెస్పాండెంట్ / ప్రతివాదులు

టు,
1వ రెస్పాండెంట్ : దాసరి రంగమణి భర్త, శ్రీహరి, హిందు, నివాసము.డోర్ నెం.74-12/1-17/3, బ్రాహ్మణ వీధి, క్రొత్త ఆర్.టి.సి.కాలని, నియర్ ఆటోనగర్ గేటు, పటమట, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా.
2వ. రెస్పాండెంట్: తెళ్ళా హరిబాబు, తండ్రి సూర్యనారాయణ, హిందు, నివాసము, కంతేరు గ్రామము, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా,
3వ. రెస్పాండెంట్ : తెళ్ళా సత్యనారాయణ, తండ్రి, సూర్యనారాయణ, హిందు, నివాసము, కంతేరు గ్రామము, తాడికొండ మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో పై ముగ్గురు ప్రతివాదులు అయివున్నారు. దావాలో ప్రతివాదులు ఎక్స్‌పార్టీ అయి వున్నారు. పైముగ్గురు మీద ఐఎ పిటిషన్‌ను పిటిషనర్ వేసినారు దానిలో ప్రతివాదులు / రెస్పాండెంట్స్ అయి వున్నారు. పై కోర్టునందు ఐఎ పెండింగ్‌లో వున్నది. అయితే రెస్పాండెంట్లు ఇల్లీగలుగా ప్రహరీ గోడ కట్టుచున్నారు దానిని ఆపమని చెప్పినను రెస్పాండెంట్లు ఆపనులేదు. అలా కట్టుట వలన పిటిషనర్/వాది నష్టపోతారు. కావున పిటిషనర్ కోర్టునందు అడ్వకేట్ కమిషన్‌నుతో పాటు మండల సర్వేయరును అపాయింటుమెంటు పిటిషన్ వేసినారు. కాని రెస్పాండెంట్సుకి నోటిసులకు వున్నది. సదరు నోటీసులను రెస్పాండెంట్సు కి పంపినను అదే అడ్రసు నందు వుంటు వుద్దేశ్య పూర్వకముగా నోటీసులు తీసుకొనందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా ది.31-01-2023 న వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥10.30ని॥లకు మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది గారి ద్వారాగాని పై తెలిపిన కోర్టు నందు హాజరు కావలెను. లేనియెడల నీ పై పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి).
వాయిదా తేది: 31-01-2023

ఇట్లు
బి.నాయుడమ్మ,
పి.సురేష్,
యన్.కోటేశ్వరరావు
పిటిషనర్/వాదులు తరుపు న్యాయవాదులు
మంగళగిరి. సెల్.నెం. 9294322229

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

ప్లాట్ నం.18, రోడ్డు నం.6, సెక్టార్ 4, ఆంధ్రా బ్యాంక్ పై అంతస్తు, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ-3, ఫోన్ నం.0866 2533455, ఇ మెయిల్ ఐడి: eeapmsidc.krishnadt@gmail.com

టెండర్ నోటీసు నెం.10/ఇఇ/ఎపిఎంఎస్ఐడిసిడివిజన్/కృష్ణజిల్లా/విజెఎ/డిబి/2022-23, తేది: 12.01.2023

ఆరు (06) సంఖ్యల పనుల కోసం ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. ఇతర వివరాల కోసం వెబ్‌సైట్: https://tender.apeprocurement.gov.in లో 14.01.2023 ఉ.10.30గం. వరకు చూడవచ్చు.

DIPRNo:1495PP/CL/ADVT/1/1/2021-22 సం/- కార్యనిర్వాహక ఇంజనీరు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఎసిపిసి, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004,
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి: sbi.05256@sbi.co.in

Rule 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) శ్రీమతి వేల్పుల సింధుప్రియ,** భర్త : విజయ కుమార్, **2) శ్రీ వేల్పుల విజయ కుమార్,** తండ్రి : నాగ మల్లేశ్వరరావు, ఫ్లాట్ నెం.403, మైత్రి హోమ్స్, హోసన్నా మందిర్ దగ్గర, గోరంట్ల, గుంటూరు - 522034. వారు **తేది: 18-05-2022** నాటికి **రూ.26,83,489/-** (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.18-05-2022**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.10-01-2023న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత & హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 18-05-2022** నాటికి **రూ.26,83,489/-** (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత & హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీమతి వేల్పుల సింధు ప్రియ, భర్త : విజయకుమార్ గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, కొరిటేపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామ డి.నెం.465/1, ఎ.10.32 సెంట్లు, దీనిలో ఎ.1.05 సెంట్లు విస్తీర్ణం, దీనిలో 754 చ॥గ॥ల స్థలం, ప్లాట్ నెం.1 దీనిలో 723 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందు నిర్మించిన అందు మైత్రి హోమ్స్ అను పేరున గల అపార్ట్‌మెంట్. **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు -113' 2", **దక్షిణం:** ఇతరుల ఆస్తి - 57' 6", **పడమర:** మురికిపూడి వెంకటాచార్యులు గారి భూమి కొంతమేర మరియు 33' వెడల్పు రోడ్డు కొంతమేర- 113' 2", **ఉత్తరం:** మద్దిరాల శివ నాగ రాజేంద్ర ప్రసాద్ గారి ప్లాట్ నెం.2 -57'6". **ఈ హద్దులలో 723 చ॥గ॥లు లేదా 604.50 చ॥మీ॥ల స్థలం, దీనిలో**

షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తిలోని 32.66 చ॥గ॥లు లేదా 27.30 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు వాటాతో గల స్థలం అందు మైత్రి హోమ్స్ మూడవ అంతస్తులోని 845 చ॥అ॥లు (కామన్ ఏరియాతో) పరిధిలో పైన తెలిపిన వాటా స్థలం అన్ని ఎమినిటీస్ మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజిమెంట్స్ హక్కులు, సదుపాయాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్‌పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.403.**హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఫ్లాట్ నెం.404, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఉమ్మడి మెట్లు & లిఫ్టు.

(సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.21/2020, తేది.02-01-2020 ప్రకారం)

తేది : 10-01-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ इलाहाबाद ALLAHABAD
యం.యం. పాడు బ్రాంచి విజయవాడ.

స్వాధీనత ప్రకటన APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్, యంయం పాడు బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత 1) మెస్సర్స్ ఎస్ ఎస్ కన్‌స్ట్రక్షన్స్,** డి.నెం. 3-11-77/3, ఆర్‌టిసి కాలనీ, మన్సూరాబాద్, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500072. **2) శ్రీ గడె రాజు, మేనేజింగ్ పార్టనర్,** డి.నెం. 3-11-77/3, ఆర్‌టిసి కాలనీ, మన్సూరాబాద్, ఎల్‌బి నగర్, హైదరాబాద్ - 500072. 3) శ్రీమతి గడె రాధ, మేనేజింగ్ పార్టనర్, డి.నెం. 3-11-77/3, ఆర్‌టిసి కాలనీ, మన్సూరాబాద్, ఎల్‌బి నగర్, హైదరాబాద్ - 500072. వారు **ఇండియన్ బ్యాంక్,** యంయం పాడు బ్రాంచి వారికి ది. 05-01-2023 నాటికి చెల్లించవలసిన బకాయి సొమ్ము (నోటీసు తేది 20-09-2022 ప్రకారం) **రూ. 1,13,16,910/- (అక్షరాల ఒక కోటి పదమూడు లక్షల పదహారు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 20-09-2022**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 09-01-2023న స్వాధీనత** తీసుకోవడమైనది ఋణగ్రహీతకు / హామీదారుకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు మొత్తం **రూ. 1,13,17,000/- (అక్షరాల ఒక కోటి పదమూడు లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే) ది. 06-01-2023** నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, యంయం పాడు** బ్రాంచి వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ప్రైమరి సెక్యూరిటీ : ఐటమ్ నెం. 1 : కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్, గండిగుంట గ్రామం ఉయ్యూరు శివారు, దగ్గరి డోర్ నెం. 6-5, ఆర్.ఎస్.నెం. 272/3, మార్కెట్ యార్డ్ దగ్గర, విశ్వశాంతి రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా, ఉయ్యూరు వద్ద 1080 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నిర్మాణానికి ప్రతిపాదించారు. **హద్దులు : తూర్పు :** పొట్లూరి వెంకటరావు గారి ఆస్తి, **దక్షిణం :** దండమూడి రామమోహనరావు గారి ఆస్తి, **పడమర :** 40 అ॥ వెడల్పు గల పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** దండమూడి రామమోహనరావు గారి ఆస్తి.

బి-షెడ్యూలు : పైన షెడ్యూలుకు చెందిన ఆస్తిలో "ఎస్ఎస్ గ్రీన్ మెడోస్" పేరు మరియు శైలితో నిర్మించబడుతున్న అపార్ట్‌మెంట్‌లో బిల్డర్ షేర్డ్ ఫ్లాట్‌లు ఆమోదించబడిన ప్లాన్ 09-08-2016 ప్రకారం బిపి నెం. 336/2016/విజయవాడ, సిఆర్‌డిఎ-12024 (32) 14/2016/విజయవాడ, కమీషనర్, సిఆర్‌డిఎ, విజయవాడ వారిచే జారీచేయబడినది.

క్ర.సం.	అంతస్తు	ఫ్లాట్ నెం.	క్ర.సం.	అంతస్తు	ఫ్లాట్ నెం.
1	మొదటి	201	7	రెండవ	303
2	మొదటి	202	8	రెండవ	304
3	మొదటి	203	9	మూడవ	401
4	మొదటి	204	10	మూడవ	403
5	రెండవ	301	11	నాల్గవ	502
6	రెండవ	302	12	నాల్గవ	504

అదనపు హామీ : హైదరాబాద్, సరూర్‌నగర్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, జిహెచ్‌యంసి, ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధి, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, మన్సూరాబాద్ గ్రామం, ఆర్‌టిసి కాలనీ, బ్లాక్ నెం. 11, వార్డు నెం. 3, ఆర్.ఎస్.నెం. 65, డి.నెం. 3-11-77/3, ప్లాట్ నెం. 18 (పార్టు) మరియు 17 వద్ద 334.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి స్టిల్ట్, ఫస్ట్, సెకండ్ మరియు థర్డ్ ఫ్లోర్స్. **హద్దులు : తూర్పు :** ఎస్. సూర్యనారాయణ గారిపేరిట గల హెచ్.నెం. 3-11-95 కి చెందిన ప్లాట్ నెం. 11 & 12, **దక్షిణం :** సి. యాదయ్య గారి పేరిటగల హెచ్.నెం. 3-11-110/2 కి చెందిన ప్లాట్‌నెం. 18, **పడమర:** 30 అ॥ వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్‌నెం. 16

తేది : 09-01-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఇండియన్ బ్యాంక్

రాజకీయాలకు అర్హత లేనివారు వైసిపి నాయకులు

- ఈ సంక్రాంతి పోరాడే శక్తినిస్తుంది : చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



ఈ సంక్రాంతి.. భవిష్యత్‌పై భరోసా కోసం పోరాడే శక్తినిస్తుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి మూడ్రోజులపాటు చంద్రబాబు కుటుంబం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ కుటుంబం శుక్రవారం నారావారిపల్లికి చేరుకున్నాయి. మూడేళ్ల తరువాత సంక్రాంతి పండగకు విచ్చేసిన నారా చంద్రబాబునాయుడును అభిమానులు, కార్యకర్తలు కలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎన్ఆర్ఐలు స్వగ్రామాలకు చేరుకుంటే సంక్రాంతికి కల వస్తుందన్నారు. నూతన ఉత్సాహం కోసం ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రజలకు, తెలుగు జాతికి తాను ఇచ్చిన ఆయుధం ఐటి అని తెలిపారు. ఈ ప్రభుత్వానికి అభివృద్ధి చేయాలనే ధ్యాస లేకపోగా బ్రాండ్ డ్యామేజి ఇమేజిను సొంతం చేసుకుందని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే ప్రజలు గుర్తిస్తారన్నారు. పవన్‌కల్యాణ్ మీటింగ్ పెడితే వైసిపి వారు తిడతారని, తాను మీటింగ్ పెడితే కుట్ర చేసి మనుష్యులను చంపి జిఒలను తీసుకొస్తారని మండిపడ్డారు. తన లెక్క ప్రకారం రాజకీయాలకు అర్హత లేని వ్యక్తులు వైసిపి నాయకులని విమర్శించారు.

బాలకృష్ణకు ఘన స్వాగతం

రేణిగుంట విమానాశ్రయంలో టిడిపి శ్రేణులు బాలకృష్ణకు ఘనంగా స్వాగతం పలికాయి. టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తెలుగు యువత నాయకులు రూపేంద్ర వర్మ, ఘనంగా స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నారావారిపల్లికి బాలకృష్ణ చేరుకున్నారు.


పేరేచర్ల జగనన్న కాలనీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు,సిపిఎం బృందం

ఆర్భాటమే.. అభివృద్ధి లేదు

జగనన్న కాలనీని సందర్శించిన ఎమ్మెల్సీ కెఎస్, సిపిఎం బృందం

ప్రజాశక్తి -మేడికొండూరు (గుంటూరు జిల్లా)

ఆర్భాటమేగానీ, జగనన్న కాలనీల్లో అభివృద్ధి లేదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏమాత్రమూ సరిపోవని, ప్రతి లబ్ధిదారుడికీ రూ.ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్లలో జగనన్న అర్బన్, రూరల్ లేఅవుట్‌లను ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిపిఎం బృందం శుక్రవారం సందర్శించింది. ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులను అడిగి నాణ్యత ప్రమాణాలను తెలుసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. పేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మంచిదేనని, ఆ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టే విధంగా కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కాంట్రాక్టర్ నిర్మించే ఇళ్లకు నాణ్యతా ప్రమాణాలు ఉండేలా చూడాలని సూచించారు. స్థలాలు ఇచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణంలో ఏటువంటి అభివృద్ధే లేదన్నారు. పాశం రామారావు మాట్లాడుతూ.. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000 పునాదికే సరిపోతున్నాయని లబ్ధిదారులు తెలిపారని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతు సంఘం సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, పేరేచర్ల సిపిఎం నాయకులు పాల్గొన్నారు.


తంబి ఆలయంలో యాత్రికుల రద్దీ

బ్రదర్ జోసఫ్ తంబి తిరునాళ్లు ప్రారంభం

- పెద్దఎత్తున తరలివచ్చిన యాత్రికులు

ప్రజాశక్తి-గన్నవరం

కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద అవుటపల్లి గ్రామంలో బ్రదర్ జోసఫ్ తంబి తిరునాళ్ల మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన గురువులు రెవరెండ్ ఫాదర్ కరుణాకర్ కాసు, ప్రొవిన్షియల్ ప్రత్యేక ప్రార్థనలతో తిరునాళ్లు ప్రారంభమైంది. రెండు తెలుగు రాష్ట్రాలనుంచే కాకుండా చెన్నై, కర్ణాటక, కేరళ నుంచి యాత్రికులు పెద్దఎత్తున తరలివచ్చారు. మూడురోజులపాటు తంబి వర్థంతి మహోత్సవాలకు వచ్చే లక్షలాది మంది యాత్రికులతో పెదఅవుటపల్లికి పంగుడ శోభ సంతరించుకుంది. ఆలయానికి యాత్రికులు అధిక సంఖ్యలో తరలి రావడంతో తంబి పుణ్యక్షేత్రం జనంతో కళకళలాడింది. తంబి సమాధిని సందర్శించి తమ మొక్కుబడులు సమర్పించుకున్నారు. చలిలో కూడా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులతో రాత్రంతా తంబి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పెదఅవుటపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిరంతరాయంగా వైద్యసేవలందిస్తున్నారు. అవసరమైన తాగు నీరు అందుబాటులో ఉంచారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రయివేటు సెక్యూరిటీ, వలంటీర్లు యాత్రికులకు తమ సేవలు అందిస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం ఆర్‌టిసి 24 గంటలూ పెదఅవుటపల్లికి విజయవాడ, ఏలూరు నుంచి బస్సులు నడుపుతోంది.

మానసిక సమస్యలున్న వారికోసం 'టెలిమానస్'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి స్వాంతన కల్పించడం కోసం జాతీయ మానసిక కార్యక్రమంలో భాగంగా విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో "టెలిమానస్" కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మానసిక సమస్యలున్న వారు 14416 లేక 18008911114416 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి ఉచిత టెలి కౌన్సిలింగ్ సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపింది. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేసే ఈ టెలిమానస్ కేంద్రంలో సుశిక్షితులైన కౌన్సిలర్లు టెలిఫోన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి, అవసరమైన సూచనలు, సలహాలు అందజేస్తారని పేర్కొంది. జనాభాలో పదిశాతం మంది మానసిక ఒత్తిళ్లు, మానసిక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపింది. మానసిక ఆందోళనలు తీవ్రరూపం దాల్చాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొంది. మానసిక సమస్యలున్న వారు టెలిమానస్ కేంద్రానికి ఫోన్‌చేసి తమ విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని సూచించింది.

రూ. 2 వేల కోట్లు .. ఓడికి చెల్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రిజర్వ్‌బ్యాంకు నుంచి బహిరంగ మార్కెట్ రుణాల కింద తీసుకున్న నగదు వచ్చింది వచ్చినట్టుగానే ఓవర్‌డ్రాఫ్ట్ చెల్లింపులకు తరలిపోయింది. అయినా ఇంకా రూ1,800 కోట్ల వరకు ఓడిలోనే ఉండడం గమనార్హం. దాదాపు 40 రోజుల తరువాత ఈ నెల పదో తేదీన రిజర్వ్‌బ్యాంకు నిర్వహించిన సెక్యూరిటీ వేలంలో పాల్గొన్న రాష్ట్రం రెండు వేల కోట్లను రుణంగా తీసుకుంది. అప్పటికే రూ.3600 కోట్ల వరకు ఖజానా ఓడిలో ఉండటంతో తీసుకున్న రుణం ఆ మొత్తం చెల్లింపులకు సరిపోయింది. అందుకే ఇంకా వంద శాతం జీతాలు, పింఛన్లను కూడా ఇవ్వలేకపోయారని అధికారులు చెబుతున్నారు.

HDFC BANK
We understand your world
బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	72754499	వెంకట లక్ష్మీశ్రీరామ్ కాట్రేనికోన	27-10-20	627000	0050-విశాఖపట్టణం	23-01-2023 3.30 PM
2	73374321	నీతిందేవి వర్ధన్ పన్నాస	05-01-22	225000	0050-విశాఖపట్టణం	23-01-2023 3.30 PM
3	73710338	దేరంగుల రాజేష్	15-09-22	57000	0704-కడప	23-01-2023 3.30 PM
4	73020962	బోయపాటి కళ్యాణి	27-04-21	810000	0705-అనంతపూర్	25-01-2023 3.30 PM
5	73498281	నలగేసిగారి కొండారెడ్డి	26-04-22	174000	0705-అనంతపూర్	25-01-2023 3.30 PM
6	73701829	శివజ్యోత్స్న యమ్మనూర్	09-09-22	68800	0705-అనంతపూర్	25-01-2023 3.30 PM
7	73641355	తలారి చరణ్ కుమార్	03-08-22	61000	0705-అనంతపూర్	25-01-2023 3.30 PM
8	73761625	శివజ్యోత్స్న యమ్మనూర్	17-10-22	23000	0705-అనంతపూర్	25-01-2023 3.30 PM
9	73310250	బీమగుంట్ల మధు	15-11-21	107000	0742-కర్నూలు	24-01-2023 3.30 PM
10	73631495	షేక్ సబీర్ బాషా	27-07-22	55000	0742-కర్నూలు	24-01-2023 3.30 PM
11	72881902	మాఘం ఎస్‌జివిపిఎం ఆకాష్	19-01-21	160000	0995-నంద్యాల	23-01-2023 3.30 PM
12	73404754	దుండి నరసింహ మూర్తి	03-02-22	85000	1243-దాబా గార్డెన్ - విశాఖపట్టణం	24-01-2023 3.30 PM
13	73087771	తూగు వెంకటరమణ రెడ్డి	21-06-21	76000	1456-ఏలూరు రోడ్డు - విజయవాడ	23-01-2023 3.30 PM
14	73444100	యడ్లపల్లి శ్రీకాంత్	09-03-22	240000	1624-పిడుగురాళ్ళ	23-01-2023 3.30 PM
15	73268845	గంగాధరరావు బొగ్గవరపు	11-10-21	62000	1624-పిడుగురాళ్ళ	23-01-2023 3.30 PM
16	73113341	దామరపు నవీన్ చక్రవర్తి	06-07-21	47000	1624-పిడుగురాళ్ళ	23-01-2023 3.30 PM
17	72753446	నాసరి వెంకటేశ్వర్లు	26-10-20	54754	1938-ఆళ్లగడ్డ	23-01-2023 3.30 PM
18	72798776	రాజేంద్రరెడ్డి గణేష్‌నం	24-11-20	340000	2025-రాయదుర్గం	25-01-2023 3.30 PM
19	72764636	పృధ్వినాథసాయి పసుపులేతి	03-11-20	200000	2025-రాయదుర్గం	25-01-2023 3.30 PM
20	72994556	లక్ష్మీ నారాయణ నేలపాటి	06-04-21	18300	2259-మాచెర్ల	25-01-2023 3.30 PM
21	72786110	జయ కృష్ణ గుంజా	16-11-20	77500	2350-తిరువూరు	23-01-2023 3.30 PM
22	73725398	సయ్యద్ మహబూబ్ సుభానీ	23-09-22	255200	2367-జగ్గయ్యపేట	24-01-2023 3.30 PM
23	73724369	సయ్యద్ మహబూబ్ సుభానీ	23-09-22	229400	2367-జగ్గయ్యపేట	24-01-2023 3.30 PM
24	72764414	భాస్కర్ అల్లూరి	03-11-20	82500	2367-జగ్గయ్యపేట	24-01-2023 3.30 PM
25	73254332	నలదల రామ్ గోపాల్	29-09-21	2651000	2392-చీరాల	24-01-2023 3.30 PM
26	73185521	బి గురుచరణ్ ప్రసాద్	18-08-21	315000	2703-KT రోడ్డు-తిరుపతి	25-01-2023 3.30 PM
27	73660607	షాను అబ్దుల్	17-08-22	23800	2813-గాజువాక-విశాఖపట్నం	23-01-2023 3.30 PM
28	73289603	పి బిందు సాగర్	26-10-21	995801	3244-పులివెందుల	23-01-2023 3.30 PM
29	73017612	రెడ్డిపోగు రంజనీ దేవి	23-04-21	122000	3991-MVP కాలనీ-విశాఖపట్నం	24-01-2023 3.30 PM
30	73120620	కోనల రాజేష్	09-07-21	84000	4015-హనుమాన్ జంక్షన్	24-01-2023 3.30 PM
31	73406504	రంగినేని భవానీ శంకర్	04-02-22	550000	4284-వెంకటగిరి	24-01-2023 3.30 PM
32	72821809	కె ముని రాజా	09-12-20	237000	4284-వెంకటగిరి	24-01-2023 3.30 PM
33	73066607	గండు శేఖర్	07-06-21	151000	4284-వెంకటగిరి	24-01-2023 3.30 PM
34	73472063	రాసిపోగుల మధు	04-04-22	40000	4494-ధోన్	23-01-2023 3.30 PM
35	73497633	టి సత్తిరాజ్	26-04-22	106000	8282-చిత్తూరు టౌన్	25-01-2023 3.30 PM
36	73634081	మణికాల సత్యం	29-07-22	50000	9146-చింతలపూడి	23-01-2023 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి
తేది: 14-01-2023 HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం


రాజ్యాంగమే సర్వోన్నతం

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఇటీవల న్యాయ వ్యవస్థను, రాజ్యాంగాన్ని చులకన చేస్తూ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యమైనవి కావు. రాజ్యాంగ పదవుల్లో ఉంటూ అదే రాజ్యాంగాన్ని తప్పుబట్టే యత్నాలు విచారకరం. 83వ అఖిల భారత శాసనసభ, శాసన మండలి సభాపతుల సమావేశంలో ధన్‌కర్ మాట్లాడిన తీరు ఆసాంతం.. రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే ప్రశ్నించేలా ఉంది. రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు రాజ్యాంగమే దఖలు పర్చినా కూడా రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు లేదని స్పష్టం చేస్తూ భారత న్యాయ చరిత్రలో మైలురాయి వంటి కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఉపరాష్ట్రపతి పదవిలో ఉన్న వ్యక్తి శంకించడం నేరుగా రాజ్యాంగంపై దాడి చేయడమే తప్ప మరొకటి కాదు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తి అదే రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలనే సవాలు చేయడం ఉపరాష్ట్రపతి కార్యాలయానికి తగనిపని. 2015లో మోడీ సర్కార్ నియమించిన న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి)ను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కూడా ధన్‌కర్ విమర్శలు గుప్పించారంటే ఉపరాష్ట్రపతి తీరు బిజెపి ఎజెండాను నెత్తినపెట్టుకొని మోస్తున్నట్లు ఉంది మినహా రాజ్యాంగ విధులు నిర్వహించేదిగా లేదు.

పరిపాలన సౌలభ్యం కోసం శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ ఇలా అన్ని విభాగాలకు అధికారాలను, విధులను కల్పించింది కూడా రాజ్యాంగమే అన్న సంగతి రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారికి గుర్తు చేయాల్సి వస్తుండటం శోచనీయం. గౌరవ ఉపరాష్ట్రపతి సర్వోన్నతమైనదిగా భావిస్తున్న పార్లమెంటుకు సైతం హక్కులను ప్రసాదించింది రాజ్యాంగమే. ఇలాంటి పరిస్థితి వస్తుందనే కేశవానంద భారతి కేసులో సర్వోన్నత న్యాయస్థానం 'ప్రాథమిక నిర్మాణం' (బేసిక్ స్ట్రక్చర్) సూత్రాన్ని ముందుకు తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ తీర్పును శంకిస్తున్నారు. సంఖ్యా బలం ఉన్నంత మాత్రాన ఏ ప్రభుత్వానికి కూడా మన గణతంత్ర వ్యవస్థలోని ప్రాథమిక నిర్మాణాన్ని తక్కువ చేసే హక్కు లేదు. పార్లమెంటులో మందబలం చూసుకొని ఏకపక్ష నిర్ణయాలతో దేశాన్ని ధ్వంసం చేయనీయకుండా కాపాడుతూ వస్తున్నది ఈ ప్రాథమిక నిర్మాణ సూత్రమే. రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులైన ఉపరాష్ట్రపతి అయినా సరే, దేశంలోని సాధారణ పౌరులైనా సరే రాజ్యాంగ 'సర్వోన్నత'ను ప్రశ్నించడం అంటే దేశ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించడమే అవుతుంది.

సార్వభౌమాధికారం అంటే ఏమిటి? అదెక్కడుందనేది కూడా రాజ్యాంగమే తేల్చి చెప్పింది. భారత రాజ్యాంగ రచనా కాలంలో రాజ్యాంగ సభలో రాజ్యాంగాన్ని ఎలా ప్రారంభించాలనే చర్చ జరిగింది. అప్పుడు భారత రాజ్యాంగాన్ని 'భారతదేశ ప్రజలమైన మేము..' అని మొదలు పెట్టి ఈ దేశ ప్రజానీకానికి సార్వభౌమాధికారాన్ని మన రాజ్యాంగ నిర్మాతలు కట్టబెట్టారు. అంతేకాదు..సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యంగా రాజ్యాంగ పీఠికలోనే స్పష్టంగా వుంది. అందువల్ల పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు ఏ ఒక్కటీ సర్వోన్నతం కాదు..కాబోవు. ఈ దేశంలో సర్వోన్నత సార్వభౌమాధికారం రాజ్యాంగానిదే..అంటే ప్రజలదే. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగా ఈ మూడింటిలో ఒక అంగంలో మెజార్టీ సభ్యులున్నంత మాత్రాన రాజ్యాంగాన్ని మార్చేయాలనుకుంటే అలాంటి పప్పులుడకవు. భారత గణతంత్ర, లౌకిక, ప్రజాతంత్ర లక్షణాన్ని ధ్వంసం చేసి ఆ స్థానంలో ఫాసిస్టు హిందూత్వ రాష్ట్ర ఏర్పాటుకు జరుగుతున్న కుట్రల్లో భాగంగానే తాజా పరిణామాలను చూడాల్సి వుంది. అటువంటి కుట్రల పట్ల ప్రజాస్వామ్యవాదులందరూ అప్రమత్తంగా వుండాలి. సార్వభౌమాధికారాన్ని కలిగియున్న దేశ ప్రజానీకమే రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని కూడా పరిరక్షించుకోవాలి.

మహనీయుల మాట



మనిషి ఎంత ముఖ్యమో, ప్రకృతి అంతకంటే ముఖ్యం. నాగరికత కంటే ప్రకృతికి సన్నిహితంగా జీవించడంలోనే మనిషికి నిజమైన సంతృప్తి లభిస్తుంది.

- జీన్ జాక్ రూసో



పారదర్శకత పేరుతో పని హక్కును హరిస్తున్న కేంద్రం

విశ్లేషణ



చక్రధర్ బుద్ధ



లావణ్యా తమంగ్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పని చేస్తున్న కార్మికుల హాజరును ఈ జనవరి 1 నుండి డిజిటల్ పద్ధతిలో నమోదు చేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించింది. పౌర బాధ్యత, పారదర్శకత పేరుతో 2021 మే లోనే ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్టు) నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) యాప్ ద్వారా హాజరు నమోదును ప్రారంభించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎన్ఆర్ఇజిఎ) అమలులో పర్యవేక్షణ బాధ్యతను మెరుగుపరిచే, పారదర్శకతను పెంచే లక్ష్యంతో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఈ యాప్‌ను ప్రారంభించింది. ఉపాధి పని ప్రదేశాలను పర్యవేక్షించడానికి పంచాయతీ స్థాయిలో ఎంపిక చేయబడి, శిక్షణ పొందిన స్థానిక మహిళలతో పాటు ఎన్ఆర్ఇజిఎ మేట్లు ఈ హాజరు నమోదు ప్రక్రియను అమలు చేయాలి. ప్రతీ కార్మికుడి హాజరుతో పాటు పని చేస్తున్న ఫోటో, పనికి హాజరైన వాస్తవ సమయాన్ని తీసుకోవడం ఈ యాప్ లక్ష్యం. దీనికి సంబంధించి అనేక రాష్ట్రాల ఉపాధి హామీ కార్మికులు, మేట్లు, ఇతర కార్యకర్తలతో మాట్లాడాం.

స్థిరమైన పని సమయాలున్న కార్మికుల హాజరును పర్యవేక్షించేందుకు ఈ యాప్ ఉపయోపడుతుంది. అయితే అనేక రాష్ట్రాల్లో ఉపాధి హామీ పనుల వేతనాలను ప్రతి రోజు చేసిన పని ఆధారంగా లెక్క కడతారు. కార్మికులు స్థిరమైన పని గంటలకు కట్టుబడి ఉండనవసరం లేదు. ఈ వెసులుబాటు వల్లే ఉపాధి హామీ పథకం పనికి డిమాండ్ బాగా వుంటోంది. కానీ ఈ యాప్ ద్వారా హాజరు నమోదు చేయడంవల్ల...కార్మికులు రోజంతా పని ప్రదేశంలో అనివార్యంగా ఉండాల్సి వస్తున్నది. ఇది ఉపాధి కూలీల ఇబ్బందులకు కారణమవుతుంది.

రాజస్థాన్‌కు చెందిన ప్రియాదేవి తన ఉపాధి హామీ పనిని ఉదయం 9 గంటల కల్లా పూర్తిచేసి, తన తోటలో పండించిన ఉత్పత్తులను స్థానిక మార్కెట్లో అమ్ముతుంది. ఎన్ఎంఎంఎస్ యాప్ ప్రవేశపెట్టడం వల్ల ఆమె పని ప్రదేశంలో రోజంతా ఉండాల్సి వస్తుంది. లేదా తన హాజరు నమోదు కోసం పని ప్రదేశాలకు రెండుసార్లు వెళ్ళాల్సి వస్తుంది. ఆ సమయంలో బేరాలను కోల్పోవాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేసింది. తాను చెయ్యాల్సిన ఇంటి పనులన్నీ తన కూతురు మీద పడడంతో ఆమె తరచుగా పాఠశాలకు డుమ్మా కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉపాధి హామీ కూలీ ఒకామె తెలిపింది.

ఎన్ఆర్ఇజిఎ కింద పని చేసే మహిళా కూలీల సంఖ్య చాలా ఎక్కువగా (2021-2022 ఆర్థిక సంవత్సరంలో 54.7 శాతం) ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల పని పరిస్థితులను మార్చడంలో ఈ పథకం చాలా కీలకంగా ఉంటోంది. సాంప్రదాయంగా వస్తున్న కుటుంబ భారాన్ని మహిళలే మోస్తుండడంతో, కొత్తగా పుట్టుకొచ్చిన ఈ యాప్ మహిళా కూలీలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది. ఉపాధి హామీ హాజరు నమోదు ప్రక్రియ ఈ ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా జరుగుతుండడంతో కూలీల పరిస్థితి సందిగ్ధావస్థలో పడి, ఉపాధి హామీ పనిని వదులుకునే పరిస్థితికి చేరుకున్నారు. దేశవ్యాప్తంగా అనేక మంది ఉపాధి హామీ మహిళా కూలీలు తమ మానసిక స్థితిని మా ముందు వ్యక్తం చేశారు. ప్రియాదేవి లాంటి కూలీ, తన పూర్తి రోజును ఉపాధి హామీ పనికి కేటాయించాలి. లేదా పూర్తిగా మార్కెట్లోనైనా ఉండిపోవాలి.

ఇతర సవాళ్ళు...

ఈ ఎన్ఎంఎంఎస్ యాప్ అమలులో కొన్ని ఇతర సవాళ్ళు కూడా ఉన్నాయి. పని సమయానికి సంబంధించిన పర్యవేక్షణలో ఒక స్థిరమైన నెట్‌వర్క్ అందుబాటులో ఉండాలి. దురదృష్టవశాత్తు అనేక గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్‌లో చాలా హెచ్చుతగ్గులు ఉంటాయి. ఈ కారణంగా కూలీలు తమ హాజరును సరిగా నమోదు చేసుకోలేకపోవడంతో వారు తమ దినసరి వేతనాలను కోల్పోతున్నారు. ఈ నెట్‌వర్క్ అందుబాటులో లేని కారణంగానే కేరళ, జార్ఖండ్ రాష్ట్రాల కార్మికులు తమ హాజరును నమోదు చేసుకోవడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమిళనాడుకు చెందిన ఉపాధి హామీ కూలీలు ఈ యాప్ ద్వారా తమ హాజరును నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఇటీవల 'న్యూస్ క్లిక్' నివేదిక కూడా బయటపెట్టింది.

ఈ యాప్ ఎన్ఆర్ఇజిఎ మేట్ల మీద కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. చేసిన పనిని కొలిచి, కూలీల హాజరు నమోదు చేసే విధంగా పంచాయతీ స్థాయిలో స్థానిక మహిళలను సంసిద్ధం చేసే బాధ్యత మేట్లకు ఉంటుంది. కానీ ఇప్పుడు మేట్ బాధ్యతలు స్వీకరించాలంటే ఒక స్మార్ట్ ఫోన్ కూడా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కొత్త నిబంధన, వేల మంది మహిళలు మేట్లు కావడానికి ఆటంకంగా తయారైంది. ఈ కారణంగానే తాము మేట్లు కావడానికి అవసరమైన అర్హత పొందలేకపోతున్నామని జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మహిళలు తెలిపారు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్లు వున్న పురుషులకు మేట్లుగా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ ఎన్ఎంఎంఎస్ యాప్ ను ఉపయోగించడంలో తమకు సరైన శిక్షణ ఇవ్వలేదని ఎంపికైన అనేక మంది మేట్లు చెప్పారు. కార్మికుల హాజరు నమోదులో ఏర్పాడే దోషాల కారణంగా, వారి వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం అవుతుంది.



పౌరుల బాధ్యత, పారదర్శకతలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించబడిన యాప్... ఎన్ఆర్ఇజిఎ కార్మికులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఫీల్డ్ అధికారులతో చర్చించకుండానే అమలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. క్షేత్రస్థాయిలో ఎన్ఆర్ఇజిఎ వాస్తవ పని తీరు పట్ల ఎన్ఎంఎంఎస్ చాలా గుడ్డిగా వ్యవహరిస్తున్నది. భాగస్వాములతో ఎలాంటి చర్చలు చేయకుండా సంస్కరణలను ప్రవేశపెట్టే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అలవాటు... ఎన్ఆర్ఇజిఎ లో పొందుపరిచిన పారదర్శకత, పౌర భాగస్వామ్య సూత్రాలకు అనుగుణంగా లేదు. ఎన్ఎంఎంఎస్ అమలులో ఏర్పడుతున్న అనేక సమస్యల వల్ల ఎన్ఆర్ఇజిఎ కింద పని చేయడం కార్మికులకు కష్టంగా తయారైంది. ఫలితంగా కార్మికులు పని చేసే హక్కును కోల్పోతున్నారు.

అమలులో దోషాలు

ఈ ఎన్ఎంఎంఎస్ యాప్‌ను పైలట్ ప్రాజెక్టుగా గత సంవత్సరం ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ యాప్ అమలులో చాలా దోషాలున్నాయని అధికారులు, కార్యకర్తలు అనుభవపూర్వకంగా ధ్రువీకరించారు. కానీ గుర్తించిన దోషాలకు సంబంధించిన సమాచారం గానీ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలుగానీ అందుబాటులో లేవు. సమాచార హక్కు దరఖాస్తులు కూడా ఎటువంటి సంతృప్తికరమైన పరిష్కారాలను చూపలేదు. ఈ యాప్ అమలులో దోషాలు కొనసాగుతున్నప్పటికీ, 2022 మే 13న ఎన్ఆర్ఇజిఎ పని ప్రదేశాల్లో (20 మంది కంటే ఎక్కువ కార్మికులు ఉన్నచోట) ఎన్ఎంఎంఎస్ యాప్ తప్పనిసరిగా అమలు చేయాలనీ, ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప మాన్యువల్ హాజరుకు ఎలాంటి అవకాశం లేదని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ జారీ అయిన వారం రోజుల లోపు అనేక మంది, పైలట్ ప్రాజెక్టులో ఏర్పడిన దోషాల గురించి ఫిర్యాదులు సమర్పించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఇంతవరకు ఎలాంటి పరిష్కారాల్ని చూపలేదు. ఎలాంటి హామీలు ఇవ్వలేదు.

భౌతిక రికార్డులేవీ?

అమలులో ఉన్న సమస్యలకు మించి...ఈ యాప్ లక్ష్యం, దాని సమర్థత అస్పష్టంగా ఉంది. చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పథకాల పర్యవేక్షణకు హామీ ఇవ్వడం, పారదర్శకతను పెంచడం ద్వారా పౌరుల బాధ్యతను పెంచే లక్ష్యంతో ఈ యాప్ ఏర్పడిందని చెప్తున్నారు. కానీ వాస్తవంలో దానికి పూర్తి విరుద్ధంగా జరుగుతున్నట్లు కనిపిస్తున్నది. కార్మికులు సంతకాలు చేసిన హాజరు రికార్డులు లేకుంటే...వారు చేసిన పనికిగాని, పనికి హాజరైన రుజువులుగాని కార్మికుల దగ్గర ఉండవు. ఎన్ఆర్ఇజిఎ ప్రాజెక్ట్‌లో పని చేసినవారి హాజరు రికార్డులు ఎన్ఆర్ఇజిఎ వెబ్‌సైట్ లో కూడా లేవని జార్ఖండ్‌లోని సింఘ్ భూమ్ జిల్లాకు చెందిన కార్మికులు చెప్పారు. కార్మికులు పనికి హాజరైనట్టు రుజువుగా ఉపయోగించే భౌతిక రికార్డులు అందుబాటులో లేకపోవడంతో రెండు పూర్తి వారాలు చేసిన పనికి వారు వేతనాలు కోల్పోతారు.

ఎన్ఆర్ఇజిఎ లో పెరిగిపోతున్న అవినీతి ఒక సమస్యగా మారుతున్నది. నకిలీ హాజరు రికార్డుల ద్వారా నిధులు కైంకర్యం అవుతున్నాయి. వాస్తవ సమయం, హాజరుపై దృష్టి పెట్టడం ద్వారా అవినీతిని పరిష్కరించవచ్చు. అయితే ఈ అవినీతి పైన, దాన్ని పరిష్కరించే ఎన్ఎంఎంఎస్ విధానం పైన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ స్పష్టత ఇవ్వలేదు. పారదర్శకత లేదా వేగవంతమైన చెల్లింపుల ప్రక్రియల విషయంలో ఎన్ఎంఎంఎస్ యాప్ పని తీరును అంచనా వేయడానికి ఎలాంటి కొలమానాలు లేవు.

సామాజిక తనిఖీలు బలోపేతం చెయ్యాలి

ఈ యాప్‌పై దృష్టి కేంద్రీకరించడం లేదా ఇతర సంక్లిష్టమైన సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి బదులుగా సామాజిక తనిఖీలు బలోపేతం చెయ్యాలని మేం బలంగా నమ్ముతున్నాం. సామాజిక తనిఖీలు పౌరులు కేంద్రంగా జరుగుతాయి. అక్కడ పౌరులకు ప్రత్యక్ష పాత్ర ఉంటుంది. తమ పంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఇజిఎ ఎలా పనిచేస్తున్నదో వారే చెబుతారు. గతంలో తనిఖీలు బాగా జరిగేవి. అయితే, సామాజిక తనిఖీ యూనిట్లు, గ్రామసభలు లాంటి పౌర కేంద్రీకృత సంస్థలను బలోపేతం చేయడానికి బదులు కార్మికులకు అందుబాటులో లేని, వారికి అర్థంకాని సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ దృష్టి పెడుతున్నట్టు కనపడుతుంది.

పౌరుల బాధ్యత, పారదర్శకతలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించబడిన యాప్...ఎన్ఆర్ఇజిఎ కార్మికులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఫీల్డ్ అధికారులతో చర్చించకుండానే అమలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. క్షేత్రస్థాయిలో ఎన్ఆర్ఇజిఎ వాస్తవ పని తీరు పట్ల ఎన్ఎంఎంఎస్ చాలా గుడ్డిగా వ్యవహరిస్తున్నది. భాగస్వాములతో ఎలాంటి చర్చలు చేయకుండా సంస్కరణలను ప్రవేశపెట్టే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అలవాటు...ఎన్ఆర్ఇజిఎ లో పొందుపరిచిన పారదర్శకత, పౌర భాగస్వామ్య సూత్రాలకు అనుగుణంగా లేదు. ఎన్ఎంఎంఎస్ అమలులో ఏర్పడుతున్న అనేక సమస్యల వల్ల ఎన్ఆర్ఇజిఎ కింద పని చేయడం కార్మికులకు కష్టంగా తయారైంది. ఫలితంగా కార్మికులు పని చేసే హక్కును కోల్పోతున్నారు.

("ద హిందూ" సౌజన్యంతో)

★

కవిత్వం

హరిదాసు కనుమరుగయ్యే...

నుదుటన నిలువు నామాల రూపం
తలపై అక్షయపాత్రతో దర్శనం
భుజాన మోసే తంబుర సాక్ష్యంగా
చేతిలో మోగే చిడతలు శబ్దం రమణీయంగా..

కాళ్లకు కట్టిన గజ్జల సవ్వడులుతో
లేత కిరణాల తోడుగా వెంట నడవగా
ఇంటి ముందర ప్రత్యక్ష దైవంగా వెలసి
హరిలో రంగ హరి అంటూ కీర్తించే..

కీర్తనలు ఆలపిస్తూ ధాన్యము స్వీకరిస్తూ
కుటుంబాలను దీవిస్తూ ఊర్లో సందడి చేస్తూ
ధనుర్మాసంలో మాత్రమే కనిపిస్తూ
పల్లెలలో దర్శనమిచ్చే...

ముగ్గులు వేసే బ్రహ్మ ముహూర్తములో
ధనధాన్యాలు స్వయం పాకానికి స్వీకరిస్తూ
ఆయురారోగ్యాలు భోగభాగ్యాలు
కలగాలని ప్రతి ఒక్కరికీ దీవెనలిస్తారు..

ధనిక పేదల భేదాలు లేక ఇల్లిల్లు తిరిగేస్తూ
శ్రీమద్రమణ గోవిందా హరి అంటూ
అక్షయ పాత్రను సూర్యుని అనుగ్రహంగా స్వీకరించే..

తరగని నిధిగా పాత్రనే భావిస్తూ
కలశాన్ని పవిత్రంగా చూస్తూ
తిరిగే హరిదాసు నేడు కనుమరుగయ్యే
కాలానుగుణంగా మాయమైపోయాడు..

వృత్తిని వదలి ఇతర వృత్తుల్లో స్థిరపడితే
సంస్కృతి సాంప్రదాయలు కళ తప్పే
హరిదాసు వేషాలు పాత్రలుగా నిలిచే
సంకురాత్రి సహజత్వం కోల్పోయి సాగే..

- కొప్పుల ప్రసాద్
సెల్ : 9885066235

అంతర్జాతీయం

మరోసారి మిలిటరీ శక్తిగా జపాన్!

ఈ నెల తొమ్మిది నుంచి జర్మనీ మినహా జి7 లోని ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, కెనడా, అమెరికాలను చుట్టివచ్చే పనిలో జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా మునిగి తేలుతున్నాడు. మే నెలలో తన స్వస్థలమైన హిరోషిమా పట్టణంలో జి7 శిఖరాగ్ర సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్నాడు. ఆ లోగా కొన్ని ఒప్పందాలను ఖరారు చేసుకొనేందుకు పూనుకున్నాడు. స్థానిక రాజకీయాలలో తన స్థానాన్ని పటిష్ట పరుచుకోవటంతో పాటు సరికొత్త జపాన్ ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపేందుకు తాపత్రయపడుతున్నాడు. ఐరోపా లోని ఉక్రెయిన్‌లో చిచ్చు పెట్టిన అమెరికా, దాని మిత్రదేశాలు దాన్నుంచి బయపడే మార్గం కనిపించక ఆసియాలో మరో వివాదం కోసం ప్రపంచ దృష్టిని మళ్లించేందుకు చూస్తున్నాయి. దానిలో భాగంగానే తైవాన్ విలీనం, దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛగా తిరిగే హక్కు, అవకాశాల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నాయి.

అనేక దేశాలపై దురాక్రమణ, దాడులకు పాల్పడిన అమెరికాకు తగిలిన ఎదురు దెబ్బలతో తలబొప్పి కట్టింది. దాంతో తన చేతికి మట్టి అంటకుండా ఇతరులను ముందుకు తోసి ఆయుధాలు అమ్ముకొంటూ ఒక వైపు ఆర్థిక లబ్ధి, మరోవైపు ప్రపంచ పెత్తనాన్ని కాపాడుకొనేందుకు చూస్తున్నది. ఐరోపాలో రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్‌ను పావుగా మార్చింది. ఆసియాలో అందుకు విశ్వాసపాత్రురాలిగా జపాన్ కనిపించింది. దాన్ని ముందుకు నెట్టే క్రమంలో ఇప్పుడు అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలు ఉన్నాయి. దీన్ని అవకాశంగా తీసుకొని తన మిలిటరీ సత్తా ఏమిటో చూపేందుకు జపాన్ పూనుకుంది. ఇంతకాలం మిలిటరీ ఖర్చు లేకుండా పరిశోధన-అభివృద్ధికి తన వనరులను మళ్లించి ఎగుమతులతో మూడు లక్షల కోట్ల డాలర్ల మేరకు విదేశీమారక ద్రవ్య నిల్వలను కూడబెట్టుకుంది. వద్దంటే డబ్బు అన్నట్లుగా బాంకుల్లో సొమ్ము దాచుకోవాలంటే ఖాతాదారులు ఎదురు చెల్లించాల్సి పరిస్థితి అక్కడ ఉంది. అలా జపాన్ ఒక బలమైన దేశంగా ఉన్నా ఆర్థిక వృద్ధిలో ఒక దీర్ఘకాలిక పక్షవాత రోగిలా మారింది. ఆ స్థితి నుంచి బయట పడేందుకు రెండవ ప్రపంచ యుద్ధం నాటి నుంచి ఆత్మరక్షణ విధానానికి పరిమితమై ఇప్పుడు ఎదురు దాడులకు సిద్ధం అవుతోంది. మిగతా దేశాల మద్దతుతో పాటు చైనాను ఎదుర్కొనేందుకు అవసరమైన సత్తా తనకు ఉండాలని చెబుతున్నది. దానిలో భాగంగానే వివిధ దేశాలతో మిలిటరీ ఒప్పందాలు, మిలిటరీ బడ్జెట్‌ను జిడిపిలో రెండు శాతానికి పెంచేందుకు పూనుకుంది.



అనేక దేశాలపై దురాక్రమణ, దాడులకు పాల్పడిన అమెరికాకు తగిలిన ఎదురు దెబ్బలతో తలబొప్పి కట్టింది. దాంతో తన చేతికి మట్టి అంటకుండా ఇతరులను ముందుకు తోసి ఆయుధాలు అమ్ముకొంటూ ఒక వైపు ఆర్థిక లబ్ధి, మరోవైపు ప్రపంచ పెత్తనాన్ని కాపాడుకొనేందుకు చూస్తున్నది. ఐరోపాలో రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్‌ను పావుగా మార్చింది. ఆసియాలో అందుకు విశ్వాసపాత్రురాలిగా జపాన్ కనిపించింది. దాన్ని ముందుకు నెట్టే క్రమంలో ఇప్పుడు అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలు ఉన్నాయి. దీన్ని అవకాశంగా తీసుకొని తన మిలిటరీ సత్తా ఏమిటో చూపేందుకు జపాన్ పూనుకుంది.

ఇప్పటికే అమెరికాతో రక్షణ ఒప్పందంలో ఉన్న జపాన్ తాజాగా బుధవారం నాడు బ్రిటన్‌తో కూడా మిలిటరీ ఒప్పందాలు చేసుకుంది. దాని ప్రకారం బ్రిటన్ మిలిటరీ జపాన్ గడ్డ మీద అడుగు పెట్టేందుకు అవకావశం ఇచ్చింది. అదే మాదిరి జపాన్ దళాలు బ్రిటన్‌కు రావచ్చు. 1903 తరువాత రెండు దేశాల మధ్య కుదిరిన ఒక కీలక ఒప్పందమిది. చైనా తమకు ఒక వ్యవస్థాపరమైన సవాలు విసురుతున్నదని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాంటి ఒప్పందాన్నే ఆస్ట్రేలియాతో కూడా జపాన్ కుదుర్చుకుంది. జపాన్, బ్రిటన్, ఇటలీ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం తరువాతి తరం యుద్ధ విమానాలను అభివృద్ధి చేసేందుకు పూనుకుంటారు. ఉత్తర కొరియా అణు, క్షిపణి ముప్పులను ఎదుర్కొనేందుకు సహకరిస్తామని ఫ్రాన్స్ ప్రకటించింది. జపాన్ లక్ష్యం ఒక్క చైనా మాత్రమే కాదు. రష్యాతో సహా ఆసియా పసిఫిక్ దేశాలన్నింటిలో ఒక ప్రాంతీయ శక్తిగా మారటం అన్నది స్పష్టం.

జపాన్‌కు చెందిన ఒకినావా దీవులు తైవాన్‌కు కూతవేటు దూరంలో ఉన్నాయి. అక్కడి అమెరికా సైనిక కేంద్రాలలో పాతబడిన వాటిని తొలగించి ఆధునిక అస్త్రాలు, శస్త్రాలను సంధించే శక్తిగల మిలిటరీ పరికరాలను శరవేగంతో ఏర్పాటు చేస్తున్నారు. అదనపు నౌకా దళాలను మోహరిస్తున్నారు. అవసరమైతే వెంటనే దాడులకు తెగబడే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ దీవుల్లో పాతిక వేల మంది అమెరికా సైనికులున్నారు. పాతికకు పైగా మిలిటరీ కేంద్రాలున్నాయి. జపాన్ లోని మొత్తం అమెరికా సైనిక స్థావరాలు, కేంద్రాలలో 70 శాతం ఒకినావా దీవుల్లోనే ఏర్పాటు చేశారు. 1951లో జపాన్‌తో అమెరికా కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం ప్రకారం ఏ దేశమైనా జపాన్ భూ భాగంపై దాడికి దిగితే దానికి రక్షణగా అమెరికా సైనికులు రావచ్చు. ఇప్పుడు మారిన పరిస్థితుల్లో సైబర్ దాడులు జరపవచ్చు. అందువలన నాటి ఒప్పందాన్ని నవీకరించి వాటికి కూడా వర్తింప చేసే విధంగా మార్పులు తలపెట్టారు. అమెరికా కూటమి తలపెట్టిన ముప్పు గురించి చైనా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంది. అంతే కాదు దాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ఎత్తుగడలు, రక్షణ ఏర్పాట్లు చేసుకుంటున్నది. వేలకిలో మీటర్ల దూరం నుంచి అమెరికా సేనలు వచ్చి చైనా మీద దాడికి దిగితే పరాభవం తప్పదు. వియత్నాం, ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణలు దానికి తగిన పాఠాలు నేర్పాయి. అమెరికా అండ చూసుకొని జపాన్ లేదా మరొక దేశమేదైనా దుస్సాహసానికి దిగితే వాటికీ అదే గతి పడుతుంది. అమెరికా-జపాన్ మిలిటరీ సహకారం-ఒప్పందాలు ప్రాంతీయ శాంతి, స్థిరత్వాలకు, మరో దేశానికి హాని కలిగించకూడదని చైనా మృదువుగా హితవు చెప్పింది. ఉక్రెయిన్ సంక్షోభాన్ని, ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలను, తైవాన్‌ను చైనా బలవంతంగా ఆక్రమించుకోనుందంటూ భూతద్దంలో చూపి దుస్సాహసాలకు దిగిన దేశాలకు తగిన పాఠం చెప్పే స్థితిలో చైనా ఉందన్నది మరిచిపోరాదు!

- సత్య

జనవాక్యం

జీవో 1 సస్పెన్షన్ అభినందనీయం

రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 పౌరులకు వ్యక్తి స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులను కల్పించింది. వాటిని హరించేవిధంగా మొన్న రెండవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు ఒకటిని తీసుకొచ్చింది. ఈ జీవోను సస్పెండ్ చేస్తూ ఈరోజు హైకోర్టు తీర్పు చెప్పటం ముదావహం. రాష్ట్రంలో ఎన్నో చట్టాలున్నాయి. ఏ చట్టమైనా ప్రజల ప్రాథమిక హక్కులను హరించేవిధంగా ఉండకూడదు. అవసరమైతే ప్రజల హక్కులను రక్షించేవిధంగా అనుకూలంగా కూడా చట్టాలను మార్చాలి. అంతేకానీ అధికారంలో ఉన్న వారికి ఒకరకంగాను, ప్రతిపక్షంలో ఉన్నవారికి ఒకరకంగాను చట్టాలను మార్చుకుంటూపోతే ప్రజాస్వామ్యం అపహస్యం అవుతుంది. 1857లో సిపాయిల తిరుగుబాటుని అణచటానికి ఆరోజు బ్రిటిష్ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని... ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం, ఈ సంవత్సరం జీవో నంబరు ఒకటిగా తీసుకొచ్చి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను అణచివేయాలనుకోవటం సిగ్గుచేటు. అలాంటి నల్లచట్టాన్ని హైకోర్టు సస్పెండ్ చెయ్యటం ప్రజాస్వామ్య వాదులందరు హర్షించాల్సిన విషయం.

- నార్నె వెంకట సుబ్బయ్య

చేయూత మాటల్లోనే...

ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం చేయూతనిస్తుందన్న ముఖ్యమంత్రి ప్రకటన మాటలకే పరిమితం! ఒకసారి ఎన్నికల వాగ్దాన పత్రాన్ని చూస్తే రైతులను ఏ విధంగా మోసం చేశారో అర్థం అవుతుంది. రైతు భరోసా కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.12,500 అని చెప్పి రూ.7500కు కుదించారు. రకరకాల ఆంక్షలతో సగం మంది రైతులను అనర్హులను చేశారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇస్తామని పెంచారు. పాడి రైతులకు లీటరు పాలకు నాలుగు రూపాయల సబ్సిడీ మరచిపోయారు. వడ్డీ లేని రుణాలు ఒట్టి మాటే! డ్రిప్ పరికరాలకు సబ్సిడీ లేదు. వై.ఎస్.ఆర్ జలకళ పేరుతో వేస్తామన్న ఉచిత బోర్లు ప్రచారానికే పరిమితం. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరి వేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సగానికి సగం తగ్గించేశారు. కొన్న ధాన్యానికి సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. పంటల కనీస మద్దతు ధర ఇవ్వడానికి మూడువేల కోట్ల రూపాయల నిధి అని చెప్పి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, మార్కెటింగ్‌కు సరైన రోడ్లు కూడా లేని దుస్థితి నెలకొంది.

- జి.రామకృష్ణ,
ముస్తాబాద, కృష్ణా జిల్లా.

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Edelweiss
Ideas create, values protect

నమోదిత కార్యాలయం: టవర్ 3, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070.
రీజినల్ కార్యాలయం చిరునామా:- నం.7-1-24/ఆర్‌టి/101 నుండి 104, 1వ అంతస్తు, రోక్సాన టవర్స్- బ్లాక్-బి, గ్రీన్‌ల్యాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు ఇహెచ్‌ఎఫ్‌ఎల్ నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు & వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-పర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. ఆ డిమాండ్ నోటీసుకు అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు తెలియజేయబడుతుంది.
సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, మిగిలిన బకాయిలు, పంపిన డిమాండ్ నోటీసు వివరాలు మరియు అక్కడ క్రింద దావావేసిన మొత్తం దిగువన ఇవ్వబడినాయి:

1. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారుని పేరు, చిరునామా మరియు లోను మొత్తం:
కొడాలి రాధిక (రుణగ్రహీత) కొడాలి ధనలక్ష్మి (సహ రుణగ్రహీత), డో.నం.57-15-7/1, ప్లాట్ నం.ఎఫ్-6, 1వ అంతస్తు, కృష్ణసాయి ఎన్‌క్లేవ్, కొత్త పి అండ్ టి కాలనీ, పంటకాలువ రోడ్డు, కృష్ణ, విజయవాడ-520008.
LAN.NO.: LVIJSTH0000063531 **లోను అగ్రిమెంట్ తేది: 12-10-2018**
లోను మొత్తం: రూ.20,00,000/- (ఇరువై లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది: **15.12.2022** ఎన్‌పిఎ తేది: **05.12.2021**
మొత్తం బకాయిలు: రూ 25,55,178.61/- (ఇరవై ఐదు లక్షల యాభై ఐదు వేల ఒక వందా డెభై ఎనిమిది రూపాయల అరవై ఒక పైసలు మాత్రమే)

సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు: **ఆస్తి యొక్క షెడ్యూల్:** కృష్ణాజిల్లా విజయవాడ 521137, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామం వద్ద ఉన్న మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.101, 1వ అంతస్తు, ఆర్.ఎస్.నం.122/17బి, సాయి రామచంద్ర గ్రాండ్యూర్, కొలిచే 48 చ.గజాలు. యుడిఎస్, తో ప్లింత్ ఏరియా 965 చ.అడుగులతో పాటు 240 చ.అడుగులు. కామన్ ఏరియా మరియు 100 అడుగులు పార్కింగ్ ఏరియా మరియు దీని **హద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **తూర్పు:** బాల్కనీ మరియు ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై.

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపట పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు పిలువడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యూరిటీలు అమలుచేయుటకు **SARFAESI** చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యూరిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్బంధించడమైనది.

ప్రదేశం: విజయవాడ, సం/- ఆధీకృత అధికారి,
తేది: 14.01.2023. ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

ఓలాలో 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన



న్యూఢిల్లీ : క్యాబ్ అగ్రిగేటర్ ఓలా తాజాగా 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ప్రొడక్ట్, టెక్నాలజీ విభాగాల్లో పనిచేసే వారిని అధికంగా తొలగించినట్లు తెలుస్తోంది. 2022లో ఓలా క్యాబ్స్, ఓలా ఎలక్ట్రిక్, ఓలా ఫైనాన్సియల్ సర్వీసు విభాగాల నుంచి 1100 మంది ఉద్యోగులను తొలగించింది. కంపెనీ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా మరోసారి తొలగింపులు చేపట్టినట్లు ఓలా వెల్లడించింది. కాగా.. ఇంజనీరింగ్, డిజైన్ విభాగాల్లో కొత్త నియామకాలు ఉంటాయని పేర్కొంది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులకు పరిహార ప్యాకేజీ అందిస్తామని ఓలా ప్రతినిధి వెల్లడించారు. గడిచిన ఏడాది కాలంలో వ్యయాలు తగ్గించుకునే పనిలో భాగంగా పెద్దసంఖ్యలో ఉద్యోగులపై వేటు వేయగా.. ఓలా ప్లే, ఓలా కార్స్, ఓలా డ్యాష్ వంటి సంస్థలను మూసివేసిన విషయం తెలిసిందే. తాజా తొలగింపులు ఈ వారమే మొదలయ్యాయని తెలుస్తోంది.

చంద్రసేనగా మార్చుకో..

- పవన్‌పై మంత్రుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

జనసేన అధినేత పవన్ కల్యాణ్ శ్రీకాకుళం జిల్లా రణస్థలం సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పేరును 'చంద్రసేన'గా మార్చుకోవాలంటూ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఫైర్ అయ్యారు. జనసేన పార్టీకి సిద్ధాంతం, లక్ష్యం లేవని విమర్శించారు. విశాఖలోని సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడుతో కలిసి పోతానని చెప్పకనే చెప్పిన పవన్ కల్యాణ్.. తన పార్టీ పేరునూ మార్చేసుకుంటే బాగుంటుందని విమర్శించారు.

జి 20 సదస్సుకు ముమ్మర ఏర్పాట్లు

త్వరలో విశాఖలో జరిగే జి 20 సదస్సుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నామని అమర్‌నాథ్ చెప్పారు. విశాఖలో ఈ ఏడాది మార్చి 3, 4 తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సమ్మిట్, అదే నెల 28, 29 తేదీల్లో జి 20 సదస్సు జరుగుతాయని తెలిపారు. జి 20 సదస్సుకు 45 దేశాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, అందుకోసం విశాఖను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దు తున్నామని చెప్పారు. సుమారు రూ.150 కోట్ల వ్యయంతో సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

పవన్‌కి ఒంటరిగా పోటీ చేసే సత్తాలేదు.. : అంబటి

సత్తెనపల్లి టౌన్ : ఒంటరిగా పోరాడే శక్తి లేని పవన్ కల్యాణ్ రాజకీయ అజ్ఞాని అని, సమాజానికి పట్టిన చీడపురుగని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల్లో రెండు చోట్లా ఓడిపోయిన పవన్‌కు రాజకీయ జననమే లేదని, ఇక వీర మరణం ఎందుకని ఎద్దేవా చేశారు. ఆరాటమే తప్ప పోరాటం తెలియని వ్యక్తి వైసిపిపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. పవన్ దృష్టిలో గౌరవం అంటే ప్యాకేజీ అని, మూడు గురించి మూడు ముళ్ల గురించి మాట్లాడే నైతిక హక్కు పవన్‌కుగాని, నాగబాబుకుగాని లేదని దుయ్యబట్టారు.

చంద్రబాబు అజెండాతోనే పవన్ రాజకీయం : సీదిరి అప్పలరాజు

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు నాయుడి అజెండాను అమలు చేయడం తప్ప సొంత అజెండా అంటూ ఏమీ లేదని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ సభలకు పేర్లను కూడా టిడిపినే నిర్ణయిస్తోందని అన్నారు. తెలుగుదేశం హయాంలో మత్స్యకారుల కోసం ఒక్క ఫిషింగ్ హార్బర్‌ను కూడా కట్టలేదని, జగన్ వచ్చాక తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను ప్రారంభించారని తెలిపారు.

రాష్ట్రంలో అభివృద్ధి కనిపించదా? : దాడిశెట్టి రాజా

చంద్రబాబు హయాంలో కంటే జగన్ హయాంలో ఎక్కువ పెట్టుబడులు వస్తున్నా ప్రభుత్వంపై పవన్‌కల్యాణ్ విషం చిమ్మడం సరైంది కాదని మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకే పవన్‌కల్యాణ్ సభలను పెడుతున్నారని విమర్శించారు. పవన్‌కల్యాణ్ ఎవరితో కలిసినా జగన్‌కి వచ్చిన నష్టమేమీ లేదని, 175 నియోజకవర్గాల్లోనూ ఒంటరిగా పోటీచేసి గెలుస్తామని అన్నారు.

రెట్టింపు రోగులను చేరడమే లక్ష్యం

ప్రిస్టన్ కేర్ వెల్లడి

Pristyn Care

హైదరాబాద్ : గతేడాది దక్షిణాది ప్రాంతంలోని ఐదు లక్షలకు పైచిలుకు రోగులతో ముఖాముఖి మార్క్‌ను చేరుకున్నట్లు ప్రిస్టిన్ కేర్ వెల్లడించింది. 2023లో ఈ సంఖ్య రెట్టింపునకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఈ సంప్రదింపులలో ఎక్కువ భాగం ప్రాక్టాలజీ యూరాలజీ, ఈస్టటిక్స్‌కు సంబంధించినవేనని పేర్కొంది. డిసెంబర్ చివరి నాటికి దక్షిణాదిలోని 300 ఆసుపత్రులు, 100 క్లినిక్‌లకు విస్తరిస్తున్నట్లు ఆ సంస్థ ఇటీవల పేర్కొంది.

నేషనల్ స్కిల్ అకాడమితో ఉపాధి కల్పన

మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ వెల్లడి

హైదరాబాద్ : నేషనల్ సేల్స్ అకాడమీని ప్రారంభించడం ద్వారా ఉపాధి పొందగల నైపుణ్యం పొంద కలిగిన నిపుణులను భారీగా సష్టించనున్నామని మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ (ఎంజిఎస్ఎ) పేర్కొంది. తమ ఈ సంస్థ ద్వారా దేశంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించనుందని పేర్కొంది. మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ ద్వారా విక్రయాలు, కస్టమర్ మేనేజ్‌మెంట్ బందాలను బలోపేతం చేయడానికి చూస్తున్న భాగస్వామి బిఎఫ్ఎస్ఐ, ఫార్మాస్యూటికల్, కన్స్యూమర్ ప్యాకేజ్డ్ గూడ్స్ కంపెనీల కోసం ధవీకరించబడిన నిపుణులను నియమించుకుంటున్నట్లు పేర్కొంది.

ఆపిల్ సిఇఒ జీతంలో భారీ కోత



కాలిఫోర్నియా: టెక్నాలజీ దిగ్గజం ఆపిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) టిమ్ కుక్ జీతంలో భారీగా కోత పడింది. గత ఏడాది టిమ్ 99 మిలియన్ల డాలర్ల వేతనం పొందారు. దీంట్లో 3 మిలియన్ల డాలర్ల బేసిక్ వేతనం ఉంది. 83 మిలియన్ల డాలర్ల స్టాక్ అవార్డులు, బోనస్ ఉన్నాయి. కాగా 2023లో టిమ్ కుక్ 49 మిలియన్ల డాలర్ల వేతనం తీసుకోనున్నారు. అంటే దాదాపుగా సగం వేతనానికి కోత పడినట్లయ్యింది. దీనికి మార్చి 10న జరగనున్న ఇన్వెస్టర్ డేలో వాటాదారుల అనుమతి లభించాల్సి ఉంది. తన జీతాన్ని తగ్గించాలని టిమ్ కుక్‌నే కోరినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంక్షోభ చాయలు నెలకొన్న నేపథ్యంలో అనేక కంపెనీలు తమ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. అధిక ద్రవ్యోల్బణం నేపథ్యంలో ఉద్యోగులు వేతనాలు పెంచాలనే డిమాండ్‌లు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కుక్ వేతనం తగ్గించుకోవడం ద్వారా ఉద్యోగుల డిమాండ్ సద్దుమణిగొచ్చని భావన.

539 రోజుల తర్వాత పృథ్వీ షాకు పిలుపు

న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు చోటు
టెస్టుల్లో సూర్యకుమార్ అరంగేట్రం: బిసిసిఐ

ముంబయి: రంజీట్రోఫీలో అదరగొడుతున్న ముంబయి ఓపెనర్ పృథ్వీ షాకు 539రోజుల తర్వాత భారతజట్టులో చోటు దక్కింది. త్వరలో న్యూజిలాండ్‌తో జరిగే టి20 సిరీస్‌కు భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ప్రకటించిన జట్టులో పృథ్వీ షాకు చోటు లభించగా.. ఆస్ట్రేలియాతో జరిగే తొలి రెండు టెస్ట్‌లకు జట్టును ప్రకటించిన జట్టులో సూర్యకుమార్ దక్కించుకొని టెస్టుల్లో అరంగేట్రం చేయనున్నాడు. న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా, వైస్ కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నారు. అలాగే ఆసీస్‌తో టెస్ట్ సిరీస్‌కు కెప్టెన్‌గా రోహిత్ వ్యవహరించనుండగా.. గాయంనుంచి కోలుకున్న జడేజా, రంజీట్రోఫీలో రాణిస్తున్న ఉనాద్కట్‌లకు చోటు దక్కింది.

న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు జట్టు: హార్దిక్(కెప్టెన్), సూర్యకుమార్(వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), గైక్వాడ్, శుభ్‌మన్, దీపక్ హుడా, త్రిపాఠి, జితేశ్ శర్మ, సుందర్, కుల్దీప్, చాహల్, ఆర్షదీప్, ఉమ్రన్ మాలిక్, శివమ్ మావి, పృథ్వీ షా, ముఖేష్ కుమార్.

ఆస్ట్రేలియాతో 2 టెస్ట్‌లకు జట్టు: రోహిత్(కెప్టెన్), కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, శ్రీకర్ భరత్(వికెట్ కీపర్లు), శుభ్‌మన్, పుజారా, కోహ్లి, శ్రేయస్, అశ్విన్, అక్షర్, కుల్దీప్, జడేజా, షమీ, సిరాజ్, ఉమేశ్, ఉనాద్కట్, సూర్యకుమార్ యాదవ్.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
సిఐఎన్: ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792
రిజిష్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ రుణగ్రహీతలు మరియు సహరుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ రుణాలు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహరుణగ్రహీతలు రుణాలకుగాను హామీగా వారి సదరు ఆస్తులు తాకట్టుపెట్టబడినవి. సదరు రుణ ఒప్పందాల నియమాలను పాటించుటలో వారు విఫలంచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణాలు ఇరెగులర్‌గా మారినందున ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు వారిచే ఉన్న బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత వివరంగా జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ కూడా వర్తించబడుతుంది మరియు దానిని సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం చార్జ్‌చేయబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణం విధానం	రుణగ్రహీతల మరియు సహ-రుణగ్రహీత పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) ప్రకటనల ప్రకారం బకాయి మొత్తాలు	ఆస్తి చిరునామా
1	26730962	ఆస్తి పై రుణం	1. పెద్దబోయిన గోపాల క్రిష్ణ 2. పెద్దబోయిన శివకుమారి	21.09.2022	INR 14,10,982.42/-	గుంటూరు జిల్లా, గుంటూరు సబారిజిస్ట్రీ, గుంటూరు న్యూ మున్సిపలు కార్పొరేషను ఏరియా, గుంటూరు గ్రామం, డోరు నం.684/సి1, గుంటూరు గ్రామ, ప్లాటు నం.16, కొత్త డోరు నం.6కొకా650 పడమర వైపు, 3వ లేను, బాలాజీనగరు, పాత గుంటూరు, గుంటూరులో ఎక.4.92సెంట్ల విస్తీర్ణంలో, మరియు దక్షిణం వైపుకుగాను ఎక.1.00సెంట్ల విస్తీర్ణంలో మరియు దానిని ప్లాట్లుగా విభజించి మరియు అట్టి ఒక ప్లాటు నం.16నకుగాను, డోరు నం.16కొకా182, విస్తీర్ణం 150చ.గ.ల ఖాళీ సైటులోకి కవరుచేయబడినది. సరిహద్దులు: **తూర్పు: శెట్టి స్వరూపకు చెందిన సైటు, 67.6అ.లు, పడమర: చింతల సాంబశివ రావుకు చెందిన సైటు, 67.6అ.లు, ఉత్తరం: 25అ.ల వెడల్పు రోడ్డు, 20అ.లు, దక్షిణం: గోవిందరాజా మదనుమోహనుచే మరియు ఇతరులు ఇతరులకు విక్రయించబడిన సైటు,20అ.లు.**

ఇందుమూలంగా మిమ్ములను కోరబడునది ఏమనగా, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు పై పట్టికలో వివరించినట్లుగా, కాంట్రాక్చువల్ రేటున దానిపై తదుపరి వడ్డీతో వారి సదరు తేదీ నుండి మరియు ఇతర ఖర్చులు మరియు చార్జీలతో మొ॥వాటితో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పేర్కొనబడినది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్‌కు ఇందు పై పేర్కొనబడిన తాకట్టుపెట్టిన ఆస్తులపై షార్ఫసీ యాక్ట్, యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద చర్యలను తీసుకొనుట ప్రారంభించారు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా కాని సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేదింపబడినారు.

సం/-
అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు

తేది: 14.01.2023
ప్రదేశం: గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
ఫారం నెం.VII

Ref: B1/237/2022 **ది.23-12-2022**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్‌లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.10.07 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద దేవీపట్నం మండలం, దామనపల్లి గ్రామంలోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి భూమిని కేటాయించు నిమిత్తము** భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందు, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంను అనుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్డు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను సమకూర్చినందు, ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంను అనుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.10.07 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద దేవీపట్నం మండలం, దామనపల్లి గ్రామం లోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి భూమిని కేటాయించు నిమిత్తము అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: అల్లూరి సీతారామరాజు **మండలం: దేవీపట్నం** **గ్రామం: మద్దిరాతిగూడెం**

క్రమ సంఖ్య	సర్వే నెం./ స.డి.నెం.	వర్గీ కరణం	మొత్తం విస్తీర్ణం ఎ.సెం.	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు	ఎ-రిజిస్టర్ ప్రకారం సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	వెబ్ ల్యాండ్ ప్రకారం సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	చెట్లు/కట్టడములు వగైరా
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)
1	22/1B	రైతు పుంజ	0.46	0.46	--	కర్రి రామిరెడ్డి (తండ్రి) బుచ్చిరెడ్డి	MC	MC	22/2	MC	తాడి-14, చింత-2 ఈత-2, వేప-2, వెదురు-4 కుంకుడు-1, సీతాఫలం-2
2	24/1A	రైతు పుంజ	0.69	0.19	--	కర్రి పందురెడ్డి (తండ్రి) వెంకటరెడ్డి	24/2	24/2	24/2	24/2	ఖాళీ స్థలం
3	24/3	రైతు పుంజ	2.72	2.71	--	కర్రి చిన్నబ్బాయిరెడ్డి (తండ్రి) వెంకటరెడ్డి	24/2	24/2, 25	MC	MC	వరి, టేకు-1, తాడి-108 చింత-9, కొబ్బరి-1 మామిడి-25, జీడిమామిడి-25 వేప-4, గుమ్మడి-1
4	35/8B	రైతు పుంజ	0.37	0.37	--	కర్రి రామిరెడ్డి (తండ్రి) బుచ్చిరెడ్డి	35/9	MC	MC	MC	వరి కొంతభాగం తాడి-17
5	38/2	రైతు పుంజ	0.93	0.74	--	కర్రి రామిరెడ్డి (తండ్రి) బుచ్చిరెడ్డి	39	37,39	37	MC	వరి కొంతభాగం తాడి-19, మామిడి-3 చింత-7, బందారు-1 వేప-2
6	39/1B	రైతు పుంజ	0.99	0.99	--	కర్రి చిన్నబ్బాయిరెడ్డి (తండ్రి) భీమిరెడ్డి	41,42	40,41	39/2,3	కొండ	వరి తాడి-4, చింత-7 సీతాఫలం-1, నారింజ-1
7	41/2A	రైతు పుంజ	3.78	1.18	--	కర్రి చిన్నబ్బాయిరెడ్డి	42	47,48	39,40	42	మామిడి-15, జీడిమామిడి-96 చింత-9, తాడి-25, వేప-3, బందారు-1
8	48/1B	రైతు పుంజ	0.99	0.27	--	కర్రి చిన్నబ్బాయిరెడ్డి (తండ్రి) భీమిరెడ్డి	47	కొయ్య గొమ్ము	48/2, 49	41	తాడి-16
9	82/2	రైతు పుంజ	2.05	2.05	--	కర్రి చిన్నజోగిరెడ్డి (తండ్రి) రామిరెడ్డి	82/5 84	82/3	82/1	80	జీడిమామిడి-83, తాడి-23 చింత-2, మామిడి-1, కొబ్బరి-3, జామ-3 దబ్బ-2, ఇరుగుడిచేవ-3 బందారు-2
10	82/3B	రైతు పుంజ	1.11	1.11	--	కర్రి చిన్నజోగిరెడ్డి (తండ్రి) రామిరెడ్డి	83	82/4	88	82/1,2	జీడిమామిడి-37, తాడి-45 చింత-1, బూరుగ-1 నల్లజీడిమామిడి-3 బందారు-1, వెదురుపొదలు-9
	మొత్తం:			**10.07**							

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. చట్టంలోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
ఫారమ్ నెం.VI (ఎ)

Ref: B1/326/2022 **ది.31-12-2022**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ (19) సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, **ఎ.వీరవరం గ్రామం** నందలి ముంపు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మానములో ముంపునకు గురియగు నిమిత్తము భూమి అవసరమైనట్లు ప్రత్యక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్టపరిహార, పునరావాసం, పునరుపాధి కల్పన చట్టం-2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనల ననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది. చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పున:స్థాపన కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10-05-2020వ తేదీన జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం. 42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమింపబడినారు.

ప్రత్యేక కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ, యూనిట్-1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది. పై చట్టంలోని సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలక్టరు /ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: అల్లూరి సీతారామరాజు **మండలం: దేవీపట్నం** **గ్రామం: ఎ.వీరవరం**

క్రమ సంఖ్య	సర్వే నెం./ స.డి.నెం.	వర్గీ కరణం	మొత్తం విస్తీర్ణం ఎ.సెం.	భూసేకరణ క్రింద విస్తీర్ణం య.సెంట్లు	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు/కట్టడములు వగైరా వివరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	106/2	రైతు పుంజ	4.15	2.79	బదిరెడ్డి రాజబాబు (తండ్రి) జోగయ్య	106/1	107	110	106/1	--
2	107/1	రైతు పుంజ	2.77	2.72	తాతి బుల్లియ్యమ్మ (భర్త) గంగన్న	107/1	108	108,110	R.F	--
3	123/2	రైతు పుంజ	5.53	1.91	నల్లా బుల్లమ్మ (భర్త) పోసియ్య	137	141	137, 141	123/1	--
	మొత్తము			**7.42**						

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
ఫారం-సి

Ref: B1/13/2023 **ది.11-01-2023**

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రెవెన్యూ (ఎల్.ఎ) శాఖ

ఆర్.ఒ.సి.నెం. 27/2021/బి2 **తేది.09-01-2023**

క్రింద చూపిన విధముగా, ప్రజా ప్రయోజనం అంటే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన పోలవరం మండలం తల్లవరం మరియు తూటిగుంట గ్రామములు ముంపునకు గురి అగుచున్నందున నిర్వాసితులకు శ్మశానవాటికి మంజూరు చేయుట కోసం రెడ్డి గణపవరం గ్రామం బుట్టాయిగూడెం మండలం లోని ఎ. 5.96 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టరు (భూసేరకర), పోవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: బుట్టాయిగూడెం **గ్రామం: రెడ్డి గణపవరం**

వ. సంఖ్య	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ క్రింద విస్తీర్ణం	వివరణ	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు/కట్టడములు వగైరా వివరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	298	5.96	5.96	స. పుంజ	వేముల రామ దుర్గారావు తండ్రి: నరసయ్య	సర్వే నెంబరు 295	సర్వే నెంబరు 299 330	సర్వే నెంబరు 296, 297,	సర్వే నెంబరు 295, 294	బూరుగుచెట్టు-1 వేప-1, తాడి-145 పొగాగు తోట బోరు-1
	మొత్తము		**5.96**							

ఏదైనా పని రోజున పని గంటల (సమయంలో) స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లానును పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన ప్రాజెక్టు, ఆర్.ఎమ్.సి. యూనిట్-1, కొవ్వూరు మరియు వారి సిబ్బందికి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయడానికి ఏదైనా భూమి పట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింది పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన ఇతర చర్యలు చేయడానికి స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే అమ్మకం / కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన రుణభారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న /ప్రభావిత వ్యక్తులందరి క్లైములను, ఈ ప్రటకటనను ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను రోజులు) లోపు భూమి పై లోపల ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

HDFC
WITH YOU, RIGHT THROUGH

హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
శాఖ: హెచ్‌డిఎఫ్‌సి హౌస్, 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029.
టెలి: 040-67699000/040-64807999, సిఐఎన్: **L70100MH1977PLC019916** వెబ్‌సైట్: వెబ్‌సైట్: **www.hdfc.com**

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ 13 (2) క్రింద

ఏదైతే దిగువ సంతకందారుడు హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్) ఆధీకృత అధికారి సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద, డిమాండ్ నోటీసు జారీ చేస్తూ సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు)/చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(లు) దిగువన సూచిస్తూ, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం, సంబంధిత నోటీసు/ల తేది నుండి 60రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగింది. దిగువ సంతకందారుడు రుణగ్రహీత(లు)/చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(లు) గల సంబంధిత చివరి చిరునామాకు నోటీసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుడి వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి, మరియు రుణగ్రహీత(లు)/ చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుడి నుండి కార్యాలయం పనివేళలో కాపీలను పొందవచ్చు.

పైదానిని అనుసరించి, ఇందుమూలంగా ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, రుణగ్రహీత(లు)/చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది, సంబంధిత పేర్లు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు /లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్ (సి)లో పేర్కొన్న సంబంధిత తేదిల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంను మరియు ఇతర డాక్యుమెంట్‌లు/రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైన సంబంధిత రుణగ్రహీత(ల)చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత రుణగ్రహీత(లు) హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తు(లు) దిగువన ఇవ్వడమైనది. రుణగ్రహీత(లు)/చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(లు)ను గమినించవలసింది ఏమనగా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానం మేరకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చు.

క్ర. సం	రుణగ్రహీత(లు)/చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(లు) పేరు	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ ఎస్సెట్స్/స్థిరాస్తి(లు) వివరణ
(a)	(b)	(c)	(d)	(e)
1	శ్రీ. అరుణసలెం సుకుమార్ (రుణగ్రహీత) శ్రీమతి. రచన జైస్వాల్ (సహ రుణగ్రహీత)	30-నవంబర్-22 నాటికి రూ.43,72,917/- (నలభై మూడు లక్షల డెభై రెండు వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే)	02-Jan-2023	రంగారెడ్డి (షంషాబాద్) జిల్లా, మహేశ్వరం మండలం, శ్రీనగర్ గ్రామం యొక్క ఎస్‌వై.నం.224/పి, ఎస్‌వై.నం.225/పి మరియు ఎస్‌వై.నం.230/పి వద్ద ఉన్న విల్లా యొక్క మొత్తం భాగం నం.97 తో బిల్డప్ ఏరియా 2500 చ.అడుగులు. లేదా 232.2576 చ.మీటర్లు. గార్డెనియా గ్రోవ్ వద్ద ఉన్న స్థలంలో నిర్మాణం కొలిచే 300 చ.గజాలు. లేదా 250.838208 చ.మీటర్లు. హద్దులు: ఉత్తరం: విల్లా నం.98, దక్షిణం: విల్లా నం.96, తూర్పు: విల్లా నం.93, పడమర: 44 అడుగులు. వెడల్పు రోడ్డు.
2	శ్రీమతి. గిడ్లా శాంతి రాణి, భర్త. లేట్ శ్రీ. వల్లపుదాసు జోసేప్ (రుణగ్రహీత), (మరణించినప్పటి నుండి), శ్రీ. విజేత గ్రేస్ వల్లపుదాసు, తండ్రి. లేట్ శ్రీ. వల్లపుదాసు జోసేప్ (రుణగ్రహీత) (మరణించినప్పటి నుండి), శ్రీ. వల్లపుదాసు సురక్ష గ్రేస్, తండ్రి. లేట్ శ్రీ. వల్లపుదాసు జోసేప్ (రుణగ్రహీత) (మరణించినప్పటి నుండి), మరియు ఇతర తెలిసిన మరియు తెలియని చట్టపరమైన వారసు(లు), చట్టపరమైన ప్రతినిధు(లు), వారసులు మరియు అప్పగింతలు లేట్ శ్రీ. వల్లపుదాసు జోసేప్ (రుణగ్రహీత) (మరణించినప్పటి నుండి) మరియు శ్రీమతి. గిడ్ల విజయ శాంతి రాణి (సహ రుణగ్రహీత) శ్రీ. సి.హెచ్.హెచ్.ఎన్. రవి తేజ (హామీదారులు)	30-నవంబర్-2022 నాటికి రూ.59,95,755/- (యాభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)	02-Jan-2023	రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రేషన్ సబ్ రిజిస్ట్రార్, మీర్‌పేట మున్సిపాలిటీ కింద, బాలాపూర్ మండలం, మీర్‌పేట గ్రామం, నంది హిల్స్ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సర్వే నం.28లో ఇంటి ప్లాట్ నం.364 ఉత్తరం భాగం కొలిచే 200 చ.గజాలు. లేదా 167.22 చ.మీటర్లకు సమానం, ప్లింత్ ఏరియా 1600 చ.అడుగులు., లేదా 148.64 చ.మీటర్లు. ఆర్‌సిసి రూఫ్ తో గ్రౌండ్ ఫ్లోర్ మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.365, దక్షిణం: ప్లాట్ నం.364, దక్షిణం భాగం మరియు ప్లాట్ నం.363, ఉత్తరం భాగం, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.390

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, చార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు రుణగ్రహీతలు తిరిగిచెల్లించలేక విఫలం చెందినట్లయితే, **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు)/స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత రుణగ్రహీత(లు)/చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(ల) ఖర్చులు మరియు పర్యవసనాలకు మొత్తం బాధ్యత వహించగలరు.

రుణగ్రహీత(లు)/చట్టబద్ద వారసు(లు)/చట్టబద్ద ప్రతినిధు(ల) **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల)/స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేదించడమైనది. ఎవరైన వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించేనట్లయితే అదే అలాచేయుటకు ప్రేరేపించన్లయితే వారికి చట్టం క్రింద చట్టబద్దంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతుంది.

తేది: 13.01.2023, హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కొరకు
ప్రదేశం: హైదరాబాద్ సం/- ఆధీకృత అధికారి

రిజిస్టర్డ్ ఆఫీస్: రమోన్ హౌస్, హెచ్‌టి పారేఖ్ మార్గ్, 169, బాక్‌బై రెక్లమేషన్, చర్చిగేట్, ముంబై-400020.

సర్, మేడమ్ వద్దు.. టీచర్ అనే పిలవాలి

- కేరళ బాలల హక్కుల కమిషన్ ఆదేశం

తిరువనంతపురం : రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులను "టీచర్" అని సంబోధించాలని కేరళ బాలల హక్కుల కమిషన్ పేర్కొంది. ఉపాధ్యాయులు పురుషులు లేదా మహిళలు ఎవరైనప్పటికీ.. 'సర్' అనో, 'మేడమ్' అనో సంబోధించడం కాకుండా 'టీచర్' అనే పిలవాలని కేరళ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ (కెఎస్‌సిపిసిఆర్) ఆదేశించింది. సర్, మేడమ్ అనే లింగ బేధం లేకుండా టీచర్ అని పిలవడమే సరైన పదమని కెఎస్‌సిపిసిఆర్ ఛైర్‌పర్సన్ కె.వి. మనోజ్ కుమార్, సభ్యుడు సి.విజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విద్యాశాఖను ఆదేశించింది. ఈ విధంగా పిలవడంతో అన్ని పాఠశాలల్లోని విద్యార్థుల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి సహాయపడుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని కూడా పెంచుతుందని కమిషన్ అభిప్రాయపడింది. ఉపాధ్యాయుల మధ్య లింగ వివక్షను అంతం చేయాలని కోరుతూ ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ ఆదేశాలు ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

వ్యాపమ్ కుంభకోణాన్ని వెలికితీసిన ఆనంద్ రాయ్‌కు సుప్రీం బెయిల్

న్యూఢిల్లీ : వ్యాపమ్ కుంభకోణాన్ని వెలికితీసిన డాక్టర్ ఆనంద్ రాయ్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డిప్యూటీ కార్యదర్శి లక్ష్మణ్ సింగ్ మార్కమ్‌కు వ్యతిరేకంగా ఫేస్‌బుక్‌లో అవమానకరమైన పోస్టు పెట్టారంటూ ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టం కింద నమోదు చేసిన కేసులో రాయ్ అరెస్టయ్యారు. ఈ బెయిల్‌కు విచారణ కోర్టు విధించిన నిబంధనలు, షరతులు వర్తిస్తాయని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది. గతేడాది మార్చి 25న మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రశ్నాపత్రం లీక్ అవడంపై నెలకొన్న వివాదంలోకి తన పేరును లాగడానికి ప్రయత్నిస్తున్నారంటూ డాక్టర్ రాయ్‌పై, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధి కెకె మిశ్రాపై అదే ఏడాది ఏప్రిల్‌లో లక్ష్మణ్ సింగ్ మార్కమ్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా డాక్టర్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు తన బెయిల్‌ను తోసిపుచ్చడాన్ని ప్రశ్నిస్తూ రాయ్ సుప్రీంను ఆశ్రయించారు.

జమ్ముకాశ్మీర్‌లో భద్రతపై అమిత్ షా సమీక్ష

జమ్ము : జమ్ముకాశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం నాడిక్కడ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం జరిపారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. రాజౌరిలో జరిగిన ఉగ్రదాడి ఘటనలో అమిత్ షా సమీక్ష నిర్వహించడం విశేషం. కేంద్రం జమ్ముకాశ్మీర్ స్వయంప్రతిపత్తి రద్దు చేసిననాటి నుంచి అంతకు ముందు కంటే ఘోరమైన స్థితిలో శాంతిభద్రతలు క్షీణించిన సంగతి తెలిసిందే. కాశ్మీరం నిత్యం రక్తమోడుతూనేవుంది. అమిత్ షా తన పర్యటనలో భాగంగా రాజౌరి జిల్లాలో పర్యటించి భద్రతా దళాలతో అక్కడి వాస్తవ పరిస్థితి గురించి సమీక్షిస్తారు. ఇటీవల రౌజారిలో జనవరి 1, 2 తేదీల్లో చోటుచేసుకున్న రెండు ఉగ్రవాద ఘటనల్లో ఇద్దరు పిల్లలతో సహా ఆరుగురు పౌరులు మరణించిన సంగతి విదితమే.

నంబినారాయణ్ గూఢచర్యం అబద్ధం

- కేరళ హైకోర్టుకు తెలిపిన సిబిఐ

తిరువనంతపురం : ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్‌పై గూఢచర్యం కేసు అబద్ధమని, అతని అరెస్టు చట్టవిరుద్ధమని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) శుక్రవారంనాడు కేరళ హైకోర్టుకు తెలియజేసింది. నంబి నారాయణన్‌పై 1994లో గూఢచర్యం కేసు నమోదు కాగా, 1996లో ఆయనను నిర్దోషిగా సిబిఐ ప్రకటించింది. ఈ కేసు దర్యాప్తు అధికారులపై సిబిఐ కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో నంబి నారాయణ్‌పై గూఢచర్యం కేసు అబద్ధమని కేరళ హైకోర్టుకు సిబిఐ తాజాగా తెలియచేసింది. నకిలీ గూఢచర్య కేసు జాతీయ భద్రతకు చెందిన తీవ్రమైన అంశమని, ఇస్రోలోని ప్రముఖ శాస్త్రవేత్తలపై తప్పుడు కేసులు పెట్టేందుకు విదేశీ శక్తులు కుట్ర పన్నాయని కోర్టుకు దర్యాప్తు సంస్థ తెలియజేసింది. నంబి నారాయణన్ తరపు న్యాయవాది కూడా భారత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమంలో కీలకమైన క్రయోజెనిక్ ఇంజిన్ టెక్నాలజీని నిలిపివేసేందుకు నంబి నారాయణన్‌పై కేసు నమోదు చేశారని కోర్టుకు తెలియజేశారు. 1990లో నంబి నారాయణన్‌పై దర్యాప్తు జరిపిన అధికారులపై సిబిఐ నమోదు చేసిన కేసు, నిందితుల బెయిల అభ్యర్థనలపై కేరళ హైకోర్టు విచారణ సందర్భంగా సిబిఐ తాజా వ్యాఖ్యలు చేసింది.

12 రోజుల్లో 5.4 సెం.మీ కుంగిన జోషిమఠ్ భూమి

ఇస్రో వెల్లడి

చమోలి : ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌లో భూమి వేగంగా కుంగుతోంది. గడిచిన 12 రోజుల్లో 5.4 సెం.మీ మేర కుంగినట్లు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ప్రకటించింది. డిసెంబర్ 27 నుండి జనవరి 8 మధ్య ఈ నగరంలో భూమి వేగంగా కుంగటం ప్రారంభమైనట్లు ప్రకటించింది. వీటికి సంబంధించిన శాటిలైట్ ఇమేజ్‌లను ఇస్రో విడుదల చేసింది. గతేడాది ఏప్రిల్ - నవంబర్ మధ్యలో 9 సెంటీ మీటర్లు కుంగిందని తెలిపింది. ఆర్మీ హెలిప్యాడ్ మరియు దేవాలయం చుట్టూ ఉన్న ప్రాంతంలోని సెంట్రల్ జోషిమఠ్‌లో మట్టిని వేగంగా తరలించడం ప్రధాన కారణం. 2,180 మీటర్ల ఎత్తులో జోషిమఠ్ - ఔలి రహదారికి సమీపంలో ఈ క్షీణత ఉందని నివేదిక పేర్కొంది. ఇప్పటికే ఈ ప్రాంతంలోని భవనాలు, రోడ్లలో పగుళ్లు ఏర్పడటంతో విపత్తు అంచున ఉన్నట్లు ప్రకటించింది. దీంతో దాదాపు 4,000 మందిని సహాయక శిబిరాలకు తరలించారు. హోటల్స్, వ్యాపార సంస్థలతో 678 గృహాలు ప్రమాదంలో ఉన్నాయని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రాంతంలో ప్రణాళిక లేని, అస్తవ్యస్తమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ముఖ్యంగా పవర్ ప్లాంట్ కోసం పర్వతాలలో పేలుళ్లు, డ్రిల్లింగ్ చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు.


ఉత్తరాఖండ్‌లోని చమోలీలో కుంగుబాటుకు గురైన నివాస ప్రాంతపు విహంగవీక్షణం

విఐపి హజ్ కోటాకు స్వస్తి పలకనున్న కేంద్రం

న్యూఢిల్లీ : ముస్లిం యాత్రికులకు ఇచ్చే విఐపి హజ్ కోటాకు కేంద్ర ప్రభుత్వం త్వరలో స్వస్తి పలకనుంది. ఈ కోటాను నిలిపివేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పేర్కొన్నారు. ఈ చర్య ముఖ్య ఉద్దేశం విఐపి సంస్కృతికి ముగింపు పలకడమేనని ఇరానీ అన్నారు. యుపిఎ హయాంలో ఏర్పాటైన ఈ విఐపి కోటా సంస్కృతికి ముగింపు పలకాలని ప్రధాని మోడీ పదవీకాలం ప్రారంభంలోనే పేర్కొన్నారని అన్నారు. త్వరలో నూతన సమగ్ర విధానాన్ని ప్రకటిస్తామని ఇరానీ పేర్కొన్నారు. 2011లో కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. హజ్‌యాత్రికులకోసం విఐపి కోటా అనేది మంచి విధానం కాదని పేర్కొంది. ఏదో కొంతకాలం తర్వాత హజ్ యాత్రలో భాగంగా ముస్లిములు సౌదీ అరేబియాలోని మక్కాకు వెళుతుంటారు. అత్యున్నత రాజ్యాంగ పదవులలో ఉన్న రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖలతో పాటు హజ్ కమిటీలు 500 మందిని ఈ కోటా కింద హజ్ యాత్రకు నామినేట్ చేయవచ్చు. హజ్ కోటాలు రెండు విధ్ధతులలో మైనారిటీవ్యవహారాల శాఖ, హజ్ కమిటీలు ద్వారా వివిధ వాటాదారులకు పంపిణీ చేస్తారు. అయితే ఈసీట్లలో 70 శాతం హెచ్‌సిఐకి రిజర్వ్ చేయబడినవి... 30 శాతం ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. హెచ్‌సిఐలో ఉన్న మొత్తం స్లాట్‌లలో 500 మందిని ప్రభుత్వ కోటా కింద ఎంపిక చేయగా, మిగిలినవి 2018-22 ముస్లిం జనాభా లెక్కల ఆధారంగా వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ కోటాను తొలగించడంతో హజ్‌కమిటీ, ప్రైవేట్ సంస్థల ద్వారానే ముస్లిం యాత్రికులు హజ్ యాత్ర చేపట్టాల్సి వుంటుంది.

బడ్జెట్‌లో 'ఉపాధి'కి రూ.2 లక్షల కోట్లు

- ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ ఏపి, తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్ ప్రజల అవసరాలు, ఆంక్షలు నెరవేర్చే విధంగా ఉండాలని అన్నారు. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 65 శాతం ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉండాలని పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలకు లాభం చేసే విధంగా బడ్జెట్‌లు రూపొందించడం వల్ల దేశంలో ఉపాధి పడిపోయిందని విమర్శించారు. ఉపాధి పెంచే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అన్నారు. అవసరం లేకున్నా గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. పోడు భూములు తీసుకుంటామని కేంద్రం అంటుందని అన్నారు. దేశమంటే ఆదానీ, అంబానీ కాదని, కోట్ల మంది ప్రజలని అన్నారు. చత్తీస్‌గఢ్‌లో మైనింగ్ కోసం ఆదానీ, అంబానీకి భూములు కట్టబెడుతున్నారని విమర్శించారు.

ఉపాధి హామీలో తెలుగు రాష్ట్రాలకు అన్యాయం

ఉపాధి హామీ పథకంలో తెలుగు రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, తక్కువ నిధులు కేటాయిస్తున్నారని వెంకట్ విమర్శించారు. తెలంగాణలో ఉపాధి హామీ నిధులను రైతుల కల్లాలకు కేటాయించడంలో తప్పేమీ లేదని అన్నారు. ఈ నిధులను వెనక్కి పంపాలని కేంద్రం అడగడం అప్రజాస్వామ్యమని పేర్కొన్నారు. రైతులకు, ప్రజలకు నష్టం కలిగించే కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును కెసిఆర్ వ్యతిరేకిస్తే, జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు. వన్ నేషన్, వన్ రేషన్ కార్డు వల్ల తెలుగు రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ అంశాలపై తెలుగు రాష్ట్రాలు ప్రతిఘటించాలని కోరారు. రాష్ట్రానికి కేంద్రం ఇవ్వాల్సిన నిధులపై జగన్ ప్రశ్నించడం లేదని విమర్శించారు. జిఒ 1 పేరుతో బ్రిటీష్ కాలం నాటి జిఒను జగన్ తీసుకొచ్చారని అన్నారు. మోడీ, బ్రిటీష్ వాళ్లు జగన్‌కు ఆదర్శమా అని ప్రశ్నించారు.

కంఝవాలా కేసులో 11 మంది పోలీసులపై వేటు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో న్యూ ఇయర్ తెల్లవారుజామున సుల్తాన్‌పురి నుంచి కంఝువాలా వరకు అంజలి అనే యువతి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 11 మంది పోలీసులపై వేటు పడింది. ఆ ఘటన జరిగిన రాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసులను సస్పెండ్ చేయాలని కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఢిల్లీ పోలీసు అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు శుక్రవారం ఢిల్లీ పోలీసు అధికారులు 11 మంది పోలీసులను సస్పెండ్ చేశారు. ఈ ఘటనతో ప్రమేయం ఉన్న వారిపై అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నట్టు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అలాగే పిసిఆర్ వ్యాన్‌లు, పోలీస్ పికెట్‌ల పర్యవేక్షక అధికారులు నిర్లక్ష్యం వహించినందుకు వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మంత్రిత్వశాఖ ఆదేశించిందని అధికారి తెలిపారు. కాగా, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల యువతి చెందడంపై.. ప్రజాగ్రహం పెల్లుబికింది.

దీంతో హోంమంత్రిత్వశాఖ స్పెషల్ కమిషనర్ షాలినీ సింగ్ నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా.. హోంమంత్రిత్వశాఖ పోలీసుల అధికారులను ఆదేశించింది.

విదేశాల్లోనూ అవినీతి బాగోతాలే

- రక్షణ కోసం ఆంటిగ్వాలో లంచాలు ఎరవేస్తున్న చోక్సీ
- అంతర్జాతీయ మీడియాలో కథనాలు



సెయింట్ జాన్స్ : పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ ఆంటిగ్వాలో రక్షణ పొందేందుకు భారీ ఎత్తున లంచాలు ఇస్తున్నట్లు తేలింది. ప్రముఖ ఆర్థిక నేర పరిశోధకుడు కెన్నెత్ రిజోక్ పరిశోధనలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వివరాలను ఆంటిగ్వాలో మెహుల్ చోక్సీ లంచం, కుట్రపేరుతో ఓ వార్తా పత్రికలో ప్రత్యేక కథనం ద్వారా వెల్లడించారు.

మెహుల్ చోక్సీ భారీగా లంచాలు ముట్టజెప్పడంతో ..అతనిని భారత్‌కు అప్పగించేందుకు, అదుపులోకి తీసుకునేందుకు అక్కడి అధికారులు అడ్డుపడుతున్నారని ఆ కథనంలో పేర్కొన్నారు. సీనియర్ పోలీస్ అధికారి ఆడోనిస్ హెన్రీతో సహా ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా తన అప్పగింతను ఆలస్యం చేస్తున్నట్లు తేల్చారు. ఆంటిగ్వాలో కోర్టు ప్రక్రియను చట్ట విరుద్ధంగా పొడగించేందుకు కుట్ర పన్నుతున్నాడని అన్నారు. చోక్సీకి చెందిన జాలీ హార్బర్ రెస్టారెంట్ అల్‌పోర్టో ఇన్‌స్పెక్టర్ హెన్రీ కనీసం రోజుకి మూడుసార్లు భేటీ అవుతున్నట్లు పలువురు సాక్షులు పేర్కొన్నారని నివేదించారు. హెన్రీతో పాటు ఆంటిగ్వా మెజిస్ట్రేట్ కాన్లిఫ్ క్లార్క్‌ను ప్రభావితం చేసేందుకు యత్నించినట్లు తెలిపారు. చోక్సీని భారత్‌కు అప్పగించాలని ఆంటిగ్వా కోర్టు ఆదేశించినప్పటికీ .. మిలియన్ డాలర్ల నగదును దొంగిలించాడని ఆరోపిస్తూ.. అక్కడి అధికారులు, న్యాయమూర్తులు విచారణను ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు.

అలాగే ఆంటిగ్వా నుండి క్యూబాకు పారిపోవడానికి కిడ్నాప్ డ్రామాలో విఫలమైన విధానాన్ని రిజోక్ ఆ కథనంలో వివరించారు. క్యూబా, భారత్‌ల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం లేనందున విచారణ నుండి తప్పించుకునేందుకు క్యూబా పారిపోవాలని చోక్సీ భావించాడని నివేదికలో పేర్కొన్నాడు. ఆయనను ఓడలో క్యూబాకు తీసుకువెళ్లేందుకు స్మగ్లర్లతో ఒప్పందం కుదుర్చుకున్నాడని, అయితే వారికి నగదు మొత్తాన్ని నిరాకరించడంతో మే 2021న డొమినికా తీరంలో పడేసినట్లు ఆ కథనంలో పేర్కొన్నాడు. వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ భారత్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా ఇతర బ్యాంకుల నుండి రుణాలు పొంది, చెల్లించకుండా ఎగనామం పెట్టి, 2018లో భారత్ నుండి పారిపోయారు. అప్పటి నుండి అతనిని భారత్‌కు రప్పించేందుకు అధికారులు యత్నిస్తున్నారు. ఇంటర్‌పోల్ చోక్సీకి రెడ్ నోటీసు కూడా జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆంటిగ్వాలో భారీ పెట్టుబడులతో అక్కడి పౌరసత్వం సంపాదించాడు.

ఉపాధ్యాయుల అధ్యయన పర్యటనపైనా ఆంక్షలు

- ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నరు తీరుపై భగ్గుమన్న ఆప్
- ఆప్ ప్రభుత్వం - ఎల్‌జి మధ్య మరో వివాదం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేస్తూ ప్రత్యర్థి రాజకీయ పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరు వివాదస్పదమవుతూనేవుంది. ఢిల్లీలో ఆప్ సర్కార్‌కు లెఫ్టినెంట్ గవర్నరు నిత్యం ఘర్షణాత్మక కొనసాగుతూనేవుంది. తాజాగా ఉపాధ్యాయుల అధ్యయన పర్యటనపైనా లెఫ్టినెంట్ గవర్నరు ఆంక్షలు విధించారంటూ ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో శిక్షణ ఇప్పించేందుకు ఉపాధ్యాయులను విదేశాలకు పంపాలని ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రణాళికను లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపగా ఆయన తిరస్కరిస్తూ వెనక్కి పంపారు. దీనిపై ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను ఫిన్‌లాండ్‌కు పంపేందుకు ఆప్ ప్రభుత్వం చేస్తున్న యత్నాలను ఆపేందుకు బిజెపి చెత్త రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. సుమారు 1100 మంది ఉపాధ్యాయులను మెరుగైన శిక్షణ కోసం సింగపూర్, బ్రిటన్, ఫిన్‌లాండ్‌లకు పంపాలని నిర్నయించామని అన్నారు. ఎల్‌జి వి.కె. సక్సేనా ఈ పర్యటనను రద్దు చేసే విధంగా ప్రశ్నలు సంధించారని మండిపడ్డారు. ప్రయాణ వ్యయం - లబ్ధి పై విశ్లేషణ పేరుతో ఎల్‌జి దేశంలోనే ఎందుకు శిక్షణ పొందకూడదని ప్రశ్నించారని అన్నారు. ఈ విశ్లేషణ పెద్ద మోసమని, పిల్లల భవిష్యత్తు ఖర్చును మీరు ఎలా నిర్ణయించగలరని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో మంత్రులు తమ కుటుంబాలతో దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌కు వెళ్లడం లేదా అని ప్రశ్నించారు. విద్యా సంస్కరణలు చేపట్టిన దేశాల్లో ఫిన్లాండ్ ఒకటని, అంతర్జాతీయ ప్రమాణాలపై శిక్షణ కోసం ఉపాధ్యాయులను పంపాలని నిర్నయించామని అన్నారు.

15 ఏళ్ల బాలికకు వివాహం చేయవచ్చా?

- ముస్లిం పర్సనల్ లా ను పరిశీలించనున్న సుప్రీం

న్యూఢిల్లీ : 15ఏళ్ళ వయస్సు కలిగిన బాలికలకు వివాహాలు చేయడం చట్టపరంగా నేరంగా పరిగణించే సమయంలో సాంప్రదాయానుసారం లేదా ముస్లిం పర్సనల్ లా ప్రాతిపదికన ఆ వయస్సు బాలికలకు పెళ్ళి చేయవచ్చా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సుప్రీం కోర్టు శుక్రవారం నిర్ణయించింది. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఈమేరకు నోటీసులు జారీ చేసింది. లైంగిక నేరాల చట్టం నుండి బాలలను రక్షించే నిబంధనలతో నిమిత్తం లేకుండా ముస్లిం పర్సనల్ లా ప్రాతిపదికన 15ఏళ్ళు ఆ పై వయస్సు కలిగిన బాలికలకు వివాహం చేయవచ్చని ఇటీవల పంజాబ్, హర్యానా హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం బెంచ్ నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలు ఇతర కోర్టులకు న్యాయపరమైన పూర్వ ఉదాహరణలుగా మారబోవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఎన్‌సిపిసిఆర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, పోస్కో, భారతీయ శిక్షా స్మృతి వంటి చట్టాలు ఇటువంటి వివాహాలను నేరంగా పరిగణిస్తున్నపుడు పర్సనల్ లా, ఆచార సాంప్రదాయాలు వంటి వాటి గురించి వాదించగలమా అని ప్రశ్నించారు. వివాహం చెల్లుబాటవుతుందా లేదా అనేదానితో నిమిత్తం లేకుండా వధువు లేదా వరుడు మైనర్ అయితే ఆ కేసులో పోస్కో నిబంధనలను వర్తిస్తాయని ఇటీవల కేరళ హైకోర్టు పేర్కొంది. పోస్కో, బాల్య వివాహాల నిషిద్ధ చట్టం వంటి చట్టాలు స్వభావరీత్యా లౌకికపరమైనవని, అవి సమాజంలోని అన్ని వర్గాల వారికీ వర్తిస్తాయని ఎన్‌సిపిసిఆర్ తరపు న్యాయవాదులు స్వరూపమా చతుర్వేది వాదించారు.

ఎన్నికల్లో ధనబలంపై ఆందోళన చెందుతున్నాం

- సుప్రీంలో ఇసి అఫిడవిట్

న్యూఢిల్లీ : ఎన్నికల్లో ధన బలం పెరుగుతుండడం పట్ల ఆందోళన చెందుతున్నామని, ఈ పరిస్థితిని అదుపు చేసేందుకు ఒక యంత్రాంగాన్ని రూపొందించామనిఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ మేరకు ఈ వారం ప్రారంభంలో ఒక అఫిడవిట్‌ను సుప్రీం కోర్టుకు అందజేసింది. ఎన్నికల సమయంలో అభ్యర్థులు విపరీతంగా ఖర్చు పెడుతున్న ధోరణిని అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలంటూ ఐఐటి గ్రాడ్యుయేట్ ప్రభాకర్ దేశ్‌పాండే ప్రజా ప్రయోజనాల పిటిషన్ (పిల్) దాఖలు చేశారు. చట్టం కింద నిర్దేశించిన పరిమితులకు మించి అభ్యర్థులు ఖర్చు పెడుతున్నారంటూ ఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ 2019లో విడుదల చేసిన నివేదికను ఆయన తన పిల్‌లో ప్రస్తావించారు. ఆ పిల్‌కు స్పందిస్తూ ఇసి అఫిడవిట్ దాఖలు చేసింది. ఎన్నికల్లో ధన బలాన్ని తగ్గించేందుకు ఇసి, ఎన్నికల వ్యయ నియంత్రణా యంత్రాంగాన్ని 2010 బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుండీ అమలు చేస్తూ వస్తోందని తెలిపింది. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదికపై ఆధారపడి పిటిషనర్ ఈ పిల్ దాఖలు చేయడం పట్ల ఇసి అభ్యంతరం వ్యక్తం చేసింది. అస్పష్టమైన, అరకొర డిమాండ్లు వున్నందున ఆ పిల్‌ను కొట్టివేయాల్సిందిగా ఇసి కోరింది.

బోల్సనారో వీసాను రద్దు చేయాలంటూ డెమోక్రాట్ల లేఖ

వాషింగ్టన్ : బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సనారో వీసాను రద్దు చేయాలని గురువారం డెమోక్రాట్స్ అమెరికా అధ్యక్షులు జోయ్ బైడెన్‌కి లేఖ రాశారు. ఇటీవల బ్రసీలియాలో చెలరేగిన హింసాత్మక దాడుల నేపథ్యంలో అమెరికా ప్రతినిధుల సభకు చెందిన 41 మంది డెమోక్రాట్లు ఈ లేఖ రాశారు. బోల్సనారో లేదా ఇతర మాజీ బ్రెజిల్ అధికారులు పదవిలో ఉన్నప్పుడు వారు చేసిన నేరాల నుండి తప్పించుకునేందుకు గాను అమెరికాలో ఆశ్రయం పొందేందుకు అనుమతించకూడదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి, బ్రెజిల్ చట్టాలకు మద్దతివ్వాలని కోరారు. ఒకవేళ విచారణకు సహకరించాలని బ్రెజిల్ ప్రభుత్వం కోరితే సాయం అందించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. దౌత్య అధికారులు, అధికారిక పర్యటనల కోసం ఎ-1 వీసాలను జారీ చేస్తారని.. బోల్సనారో అక్కడ ఉండేందుకు చట్టబద్ధమైన ఆధారం ఉందో లేదో నిర్ధారించుకునేందుకు యత్నించాలని, ఒకవేళ దౌత్య వీసాను వినియోగిస్తుంటే రద్దు చేయాలని కోరారు. జనవరి 1న బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ప్రమాణ స్వీకరానికి రెండు రోజుల ముందు బోల్సనారో అమెరికాకి వెళ్లిన సంగతి తెలిసిందే. గత ఆదివారం బోల్సనారో మద్దతుదారులు నేషనల్ కాంగ్రెస్, అధక్ష భవనం, సుప్రీంకోర్టులపై దాడి చేసిన సంగతి తెలిసిందే.


శరద్ యాదవ్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సీతారాం ఏచూరి

శరద్ యాదవ్‌కు నివాళి

పాట్నా : కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్‌కు నివాళిగా ఒక రోజు సంతాప దినం పాటించాలని బీహార్ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిపిఐఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి తదితర ప్రముఖులు యాదవ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శరద్‌యాదవ్ మృతి పట్ల బీహార్ గవర్నర్ ఫగు చౌహాన్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఉప ముఖ్యమంత్రి, ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్, ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రస్తుతం కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స కోసం సింగపూర్ ఆసుపత్రిలో ఉంటున్న లాలూ ప్రసాద్ వీడియో సందేశం ద్వారా తన సంతాపాన్ని తెలియజేశారు. శరద్‌యాదవ్ గొప్ప సామ్యవాద నేత అని లాలూ ఈ సందర్భంగా కొనియాడారు.

విద్వేష ప్రసంగాలపై చర్యలేం తీసుకున్నారు?

- అఫిడవిట్ దాఖలు చేయండి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో 2021లో జరిగిన విద్వేష ప్రసంగాల సంఘటనలపై దర్యాప్తునకు సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. విద్వేషపూరిత ప్రసంగాల సందర్భంగా హింసకు పాల్పడాల్సిందిగా పిలుపిచ్చారని, నాజీ తరహాలో వందనాలు కూడా చేశారని హక్కుల కార్యకర్త, మహాత్మాగాంధీ ముని మనవడు తుషార్‌గాంధీ పేర్కొన్నారు. 2021 డిసెంబరు 19న విద్వేష ప్రసంగాలపై 2022 మే 4న ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని లేదా అనుమానితులను ప్రశ్నించలేదని, చార్జిషీట్లు దాఖలు చేయలేదని తుషార్ గాంధీ తరపున న్యాయవాది షాదన్ ఫరాసత్ ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం బెంచ్‌కి తెలియజేశారు. "దర్యాప్తు విషయంలో మీరేం చేస్తున్నారు? ఐదు నెలల తర్వాత కేవలం ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అది జరిగి కూడా ఎనిమిది నెలలైంది. అప్పటినుండి అసలు పురోగతే లేదు. దర్యాప్తు అధికారి ఎవరు? " అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ఢిల్లీ పోలీసుల తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్‌ను ప్రశ్నించారు. తెహ్‌సీన్ పూనావాలా కేసులో సుప్రీం ఇచ్చిన ఆదేశాలను ఇక్కడ ఉల్లంఘించినట్లు స్పష్టంగా తెలుస్తోందని ఫరాసత్ పేర్కొన్నారు. ఇటువంటి విద్వేష ప్రసంగాల సంఘటనలు జరగకుండా అడ్డుకోవడానికి పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆ కేసులో సుప్రీం పేర్కొంది. "ఇప్పటివరకు ఢిల్లీ పోలీసులు చెప్పినదేంటంటే, అంతా బాగానే వుంది, దర్యాప్తు జరుగుతోంది అని మాత్రమే, దేశ రాజధానిలోనే ఇటువంటి ఘటనలు జరిగితే, ఇక ఎలాంటి సమాజం అభివృద్ధి చెందుతుంది?" అని ఆయన ప్రశ్నించారు. అప్పటి ఢిల్లీ పోలీసు కమిషనర్ రాకేష్ అస్తానాపై తుషార్ గాంధీ కోర్టు ధిక్కార పిటిషన్ వేశారు. దానిపై విచారణ జరిగింది.

సంక్షోభాలు లేని ప్రపంచీకరణ

- గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో మోడీ

న్యూఢిల్లీ : వాతావరణ, రుణ సంక్షోభాలను సృష్టించని ప్రపంచీకరణ జరగాలని వర్ధమాన దేశాలు కోరుకుంటున్నాయని ప్రధాని మోడీ అన్నారు. వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో శుక్రవారం ఆయన ప్రసంగించారు. "సార్వజనీకరణ సూత్రాన్ని మేం అభినందిస్తాం. అయితే, ఎలాంటి సంక్షోభాలు లేని సార్వజనీకరణ కావాలి, అది, వ్యాక్సిన్ల పంపిణీలో అసమానతలకు దారితీసేలా వుండకూడదు, లేదా అంతర్జాతీయ సరఫరా గొలుసులపై అధికంగా ఆధారపడరాదు." అని అన్నారు. మొత్తంగా మానవాళికి అభ్యున్నతిని సాధించే, సంక్షేమాన్ని కలిగించే ప్రపంచీకరణనే కోరుకుంటున్నాం, ఒక్క మాటలో చెప్పాలంటే, మానవాళి ప్రయోజనాలే లక్ష్యంగా ప్రపంచీకరణ జరగాలని చెప్పారు. గ్లోబల్ సౌత్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను భారత్ ఏర్పాటు చేస్తున్నట్లు మోడీ ప్రకటించారు. 'ఇతర వర్ధమాన దేశాలతో నైపుణ్యాలను పంచుకునేందుకు అంతర్జాతీయ పేద దేశాల సైన్స్, టెక్నాలజీ చొరవ'ను ప్రారంభిస్తామని చెప్పారు. ఆరోగ్య మిత్ర ప్రాజెక్టును ప్రకటిస్తూ, దీనికింద భారత్, ప్రకృతి విపత్తులు లేదా మానవతా సంక్షోభాలను ఎదుర్కొంటున్న ఏ వర్ధమాన దేశానికైనా అత్యవసరమైన మెడికల్ సరఫరాలను అందజేస్తుందని తెలిపారు. గ్లోబల్ సౌత్ యంగ్ డిప్లమేట్స్ ఫోరమ్‌ను ఏర్పాటు చేయాలని మోడీ ప్రతిపాదించారు.

ఎంవి గంగా విలాస్ ప్రారంభం

ప్రపంచంలోనే అతి పెద్ద నదీ పర్యాటక క్రూయిజ్ 'ఎంవి గంగా విలాస్'ను ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ప్రారంభించారు. 32 మంది విదేశీ పర్యాటకులు బంగ్లాదేశ్ మీదుగా అస్సాంలోని దిబ్రూఘర్ చేరుకోవడానికి తొలి ప్రయాణం చేశారు. రెండు దేశాల్లో 27 నదుల గుండా సాగే గంగా విలాస్ ప్రయాణ మార్గంలో 50 ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలను వీక్షించే అవకాశం ఉంటుంది. వారణాసిలో మొదలైన ఈ గంగా విలాస్ ప్రయాణం భారత్‌లో కొత్తతరం పర్యాటకానికి నాంది పలుకుతోందని ప్రధాని అన్నారు. ఇది కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. దేశంలో మరికొన్ని ప్రాంతాల్లో ఇటువంటి నదీ పర్యాటక నౌకలు రానున్నాయని తెలిపారు.

51 రోజుల ప్రయాణానికి రూ.20 లక్షలు

18 సూట్లు ఉండే ఈ నౌకలో 36 మంది పర్యాటకులు ప్రయాణించవచ్చు. 51 రోజుల పాటు 3,200 కిలోమీటర్ల దూరం సాగే ఈ ప్రయాణంలో ఒక్కొక్కరికి సుమారు రూ.13 లక్షల నుంచి రూ.20లక్షల వరకు ఖర్చు అవనున్నట్లు క్రూజ్ నిర్వాహకులు తెలిపారు. రోజుకు రూ.25 వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చవుతుంది.

నాసిక్ జిల్లాలో ట్రక్కు, బస్సు ఢీ : 10 మంది మృతి

ముంబయి : మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో వేగంగా వస్తున్న బస్సు, ట్రక్కును ఢీకొనడంతో 10మంది మరణించారని పోలీసులు తెలిపారు. థానే జిల్లా అంబర్‌నాథ్ నుండి బయలుదేరిన ప్రైవేట్ లగ్జరీ బస్సు షిర్డీకి వెళుతుండగా శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది. మరణించిన వారిలో ఏడుగురు మహిళలు, ఇద్దరు బాలురు, ఒక పురుషుడు వున్నారు. గాయపడిన వారిని సిన్నార్‌లోని ఆస్పత్రికి తీసుకెళ్ళారు. అయితే గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా వుండడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు.

ఆ పని చేసింది నేను కాదు : శంకర్ మిశ్రా

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సష్టించిన ఎయిర్ ఇండియా 'పీ గేట్' ఘటనపై నిందితుడు శంకర్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. తోటి ప్రయాణికురాలైన వద్ధురాలిపై తాను మూత్రం పోసినట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదని, ఆమె తనంత తానే పోసుకుందని ఢిల్లీ కోర్టుకు తెలిపాడు. నిందితుడు శంకర్ మిశ్రాను ఇటీవల బెంగళూరులో అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు ఆయనను ఢిల్లీకి తీసుకెళ్లి పాటియాలా హౌస్ కోర్టు లో హాజరు పరిచారు. అతడిని ప్రశ్నించేందుకు కస్టడీకి ఇవ్వాలని కోరారు. అయితే, పోలీసుల అభ్యర్థనను తిరస్కరించిన కోర్టు ఆయనను 14 రోజుల జుడీషియల్ రిమాండ్‌కు తరలించింది. తాజాగా, శంకర్ మిశ్రా కస్టడీ కోరుతూ తాజాగా ఢిల్లీ పోలీసులు సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై సెషన్స్ కోర్టు జారీ చేసిన నోటీసుకు స్పందిస్తూ శంకర్ మిశ్రా పై వ్యాఖ్యలు చేశాడు. శంకర్ మిశ్రాపై వచ్చిన ఆరోపణలను అసహ్యకరమైనవిగా పేర్కొన్న న్యాయమూర్తి ఆయన పెట్టుకున్న బెయిలు దరఖాస్తును నాలుగు రోజుల తర్వాత తోసిపుచ్చారు. నిందితుడి అసభ్య ప్రవర్తన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని, బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది. మహిళపై తాను మూత్ర విసర్జన చేయలేదన్న మిశ్రా వ్యాఖ్యలను బెయిలు పిటిషన్ సందర్భంగా ఆయన తరపు న్యాయవాదులు పేర్కొనకపోవడం గమనార్హం.

టిసిఎస్‌లో ఇంటి నుంచి పనికి స్వస్తి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఇంటి నుంచి పని సౌలభ్యాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఇకపై ఉద్యోగులందరూ విధిగా కార్యాలయాలకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకూ ఇంటి నుంచి పనిచేసిన వారంతా తమ రోల్స్‌కు అనుగుణంగా తిరిగి ఆఫీసులకు రావాలని సూచించింది. "ఆఫీస్‌కు వచ్చి పనిచేస్తే ఉద్యోగులకు మరిన్ని విషయాలు అనుభవపూర్వకంగా తెలుస్తాయి. చాలా పనులు జరుగుతాయి. ముఖ్యంగా గత రెండేళ్లకాలంలో చేరిన ఉద్యోగులకు ఈ అనుభవం చాలా అవశ్యం. కొత్త ఉద్యోగులు ఆఫీస్‌లకు వస్తే టిసిఎస్ విభిన్న కోణం అర్థమవుతుంది. వారివారి పాత్రలు ఏంటనేవి ఉద్యోగులకు తెలుస్తాయి" అని టిసిఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎన్ గణపతి సుబ్రమణియమ్ పేర్కొన్నారు.

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్
इलाहाबाद ALLAHABAD

యం.యం. పాడు బ్రాంచి
విజయవాడ.

స్వాధీనత ప్రకటన APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్, యంయం పాడు బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత మెస్సర్స్ బర్కాత్ ఫ్రూట్స్, ప్రొ॥ శ్రీ ఎస్‌కె. చంద్‌పాషా,** డి.నెం. 18-1-17, మ్యాంగో మార్కెట్, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003. **హామీదారు : శ్రీ ఎస్‌కె. మహిది భాను,** డి.నెం. 18-1-17, మ్యాంగో మార్కెట్, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003 వారు **ఇండియన్ బ్యాంక్**, యంయం పాడు బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము (నోటీసు తేది 04-08-2022 ప్రకారం) **రూ. 37,16,000/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 02-11-2022**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 10-01-2023**న **స్వాధీనత** తీసుకోవడమైనది ఋణగ్రహీతకు / హామీదారుకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు మొత్తం **రూ. 37,16,000/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) ది. 09-01-2023 నుండి** తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్, యంయం పాడు బ్రాంచి** వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

తనఖా పెట్టబడిన ఆస్తి శ్రీ ఎస్‌కె చంద్ పాషా గారి పేరిట ఉన్నది :
